# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 19 నవంబర్ 2023 : పేజీలు 12


### ప్రజల సంక్షేమమే

# ప్రభుత్వ ధ్యేయం

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం సనత్ నగర్ లోని కోవెల్ స్కూల్ గ్రౌండ్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో, సనత్ నగర్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని చెప్పారు. కులవృత్తులను ప్రోత్సహించే విధంగా పలు కార్యక్రమాలు తీసుకొచ్చినట్లు వివరించారు.

మిగతా 2లో

### హామీల అమలులో

# బీఆర్ఎస్ పూర్తిగా విఫలం



- అభివృద్ధి సంక్షేమం కోసం బిజెపిని గెలిపించుకుందాం
- హుజూరాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్
- ఈటల సమక్షంలో బిజెపిలో చేరిన వనస్థలిపురం,బిఎన్‌రెడ్డి నగర్ వాసులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మోసపూరిత వాగ్దానాలు, అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ సర్కార్ ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని, హామీల అమలులో పూర్తిగా విఫలమైన బీఆర్ ఎస్‌కు తగిన బుద్ధి చెప్పి అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం, అభివృద్ధి సంక్షేమం కోసం భారతీయ జనతా పార్టీ అభ్యర్దులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని హుజూరాబాద్ ఎమ్మెల్యే, బిజెపి ఎన్నికల మెనిఫెస్టో కమిటి చైర్మన్ ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్ సాహెబ్‌నగర్‌లో స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

మిగతా 2లో

### పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో

# అభివృద్ధి శూన్యం

**జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అభివృాఎద్ధి శూన్యమని కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ బేగంపేట్ డివిజన్ శ్యామ్ లాల్ బిల్డింగ్‌లో

మిగతా 2లో

### ప్రజలకు మేలు జరగాలంటే

# కాంగ్రెస్ రావాలి

**కొలన్ హన్మంత్ రెడ్డి**



నిజాంపేట్ మేజర్ న్యూస్ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రగతి నగర్ కాకతీయ హిల్స్ లోని అజయ ఆర్కేడ్ అపార్ట్మెంట్స్ వాసులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్

మిగతా 2లో

# సమస్యలు పరిష్కరిస్తాం

- మంత్రి కెటిఆర్
- మహిళలతో క్రిక్కిరిసిపోయిన జుమ్మెరాత్‌బజార్ చౌరస్తా పరిసరాలు
- గోషామహల్‌లో బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే, నియోజకవర్గంను దత్తత తీసుకుంటా



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్. పార్టీని స్థానిక ప్రజలు గెలిపిస్తే,నియోజకవర్గంను తాను దత్తత తీసుకుని,స్థానిక సమస్యలన్ని పరిష్కరించి, నియోజకవర్గంను మరో గచ్చిబౌలిగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర మంత్రి కె.టి.ఆర్. పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం రాష్ట్ర మంత్రి కె.టి.ఆర్.

మిగతా 2లో

# అభివృద్ధి చేశాం.. మరోసారి ఆశీర్వదించండి

● కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ హామీలు ●అభివృద్ధిలో అందరికీ భాగస్వామ్యం ● ప్రగతి సాగాలంటే టిఆర్ఎస్ గెలవాలి

● కెసిఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం పక్క ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కూకట్ పల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృాఎద్ధి చేశామని.. మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. నియోజకవర్గాన్ని మరింత అభివృాఎద్ధి చేస్తానని కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావు తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది. శనివారం ఓల్డ్ బోయినపల్లిలోని వేలాదిమంది కార్యకర్తలు నిర్వహించిన ర్యాలీలో కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి బోయిన్పల్లి డివిజన్లోని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ బ్రమ్మరథం పట్టారు. ప్రతి కాలనీలో ర్యాలీ నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృాఎద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత పదేళ్ల కాలంలో చరిత్రత్మకమైన పనులు చేసి చూపించామని అన్నారు. ప్రగతి సాగాలంటే మరోసారి టిఆర్ఎస్ ప్రభుత్వం గెలవాలని తెలిపారు. దశాబ్దాలుగా బోయిన్పల్లిలోని హస్మత్ పేట చెరువు వద్ద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారని, కానీ అక్కడ కల్వర్టు నిర్మించి చెరువును సుందరీకరించి బతుకమ్మ కుంటలు వంటివి ఏర్పాటు చేసి చూపించామని తెలిపారు. 2014 సంవత్సరానికి ముందున్న.. ప్రస్తుతం ఉన్న కూకట్ పల్లి ఒక్కసారి బేరీజు వేసుకోవాలని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో కూకట్ పల్లి అభివృాఎద్ధి చేసుకున్నామని, అన్నిరంగాల్లో అభివృాఎద్ధి చేసుకుంటున్నామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎప్పుడైనా రైతుబంధు, కల్యాణలక్ష్మి వంటి పథకాల గురించి పథకాలు అమలు చేయాలనే ఆలోచన వారికి వచ్చిందా.. ? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో సర్కార్ ఆసుపత్రికి వెళ్లక పోయే వాళ్లమని.. కానీ ఇప్పుడు సర్కార్ ఆసుపత్రిలో ప్రసవం కావాలని పోతున్నారన్నారు. ఇంకా పూర్తిస్థాయిలో పనులు త్వరలోనే పూర్తవుతాయని అన్నారు. ఎట్లాగూ గెలిచేది లేదన్న ఉద్దేశంతో నలభై రెండు పేజీల కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి విశ్వవినీయత లేదని చెప్పారు. అంతేకాకుండా గల్లీ గల్లీకి సిసి రోడ్లు ఇంటింటికి మంచినీరు నిరంతర విద్యుత్ తో పాటు శాంతిభద్రతలకు ఎక్కడా విఘాతం కలగకుండా ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసే ముఖ్యమంత్రి మన కేసీఆర్ అని తెలిపారు. కెసిఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం పక్క అని అన్నారు. అందుకనే రాబోయే రోజుల్లో మళ్లీ కారు గుర్తుకు ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## వివేకానందను గెలిపిస్తే మరింత అభివృద్ధి : మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : వివేకానందను గెలిపిస్తే నియోజకవర్గం అన్నివిధాలా అభివృాఎద్ధి చెందుతుందని అలాగే మరోమారు హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ను గెలిపించాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి విజ్ఞపి చేశారు. శనివారం భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రజా ఆశీర్వాద సమావేశాలలో భాగంగా 9వ డివిజన్ పరిధిలో భవ్యాస్ ఆనందంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ రజిత రవికాంత్ ఆధ్వర్యంలో, 10వ డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ మేకల వెంకటేష్ ఆధ్వర్యంలో, 8వ డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదిత్య లాగున్ వద్ద ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సమావేశాలలోమేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద గౌడ్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిలు ముఖ్య అతిధులుగా విచ్చేసి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసీ బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో పలువురు సీనియర్స్, యువకులు, మహిళలు అసోసియేషన్ సభ్యులు భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో సాధించిన ప్రగతిని తెలియజేసారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరిచిన సంక్షేమాభివృాఎద్ధి పథకాలు, వివిధ కార్యక్రమాలు వంటివి వివరిస్తూ, ఎల్లవుడూ అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కేపీ వివేకానంద నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వేగంగా అభివృాఎద్ధి చెందుతోందని అన్నారు. కార్పొరేషన్ అభివృాఎద్ధి ఎమ్మెల్యే కేపీ వివేకానందతోనే సాధ్యమవుతుందని అన్నారు. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే కేపీ వివేకానందను గెలిపించుకోవాలని, వారి గెలుపునకు మనమందరం కృాఎషి చేయాలన్నారు. ఈనెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ అమూల్య మైన ఓటును కారు గుర్తుపై వేయాలని అభ్యర్థించడం జరిగింది. ఈమేరకు స్థానిక ప్రజలు ఏకగ్రీవంగా తమ మద్దతు ఎమ్మెల్యే కేపీ వివేకానందకే ఉంటుందని, భారీ మెజారిటీతో ఎమ్మెల్యేని గెలిపించుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సభ్యులు, స్థానిక డివిజన్ ఆయా కాలనీ అసోసియేషన్ సభ్యులు, అధ్యక్షులు, ప్రగతి నగర్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరిస్తాం

**మొదటి పేజి తరువాయి :** ప్రత్యేకంగా గోషామహల్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్. పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి నందకిశోర్ వ్యాస్‌తోకల్సి జుమ్మెరాత్‌బజార్,మంగళ్‌హాట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రోడ్డు షో కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. అనంతరం రాష్ట్ర మంత్రి కె.టి.ఆర్. మాట్లాడుతూ గోషామహల్‌లో త మ పార్టీ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్‌ను గెలిపిస్తే, మూసి నదిని పూర్తిగా సుందరీకరణ చేస్తామని, నియోజకవర్గంను సమస్యలులేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఆయన చెప్పారు. మూడోసారి సి.ఎం. కె.సి.ఆర్.ను గెలిపించి, హ్యాట్రిక్ సి.ఎం.గా కానుక ఇవ్వాలని, బి.ఆర్.ఎస్. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నగరంలో మతఘర్షణలకు పూర్తిగా అడ్డుకట్ట పడిందని,ఇరు మతాలవారు కల్సికట్టుగా జీవిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యే కేవలం మతం గురించి మాట్లాడుతారని,మతంవల్ల ఓరిగేది ఏమిలేదని,అందుకే అభివృద్ధికే పట్టం కట్టాలని ఆయన మహిళలను అభ్యర్థించారు. గోషామహల్ నియోజకవర్గంలో మార్వాడి ఓటర్లు అధికంగా ఉన్నందునే,తమ పార్టీ నందకిశోర్ వ్యాస్‌కు టిక్కెట్టును కేటాయించిందని, ఒకవేళ నందకిశోర్ వ్యాస్‌ను మర్వాడిలందరుకల్సి కట్టుగా భారీ మెజారిటీతో గెలిపిస్తే, మర్వాడిలకు ఏ సమస్యలు ఉన్న తాను వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరిం చే బాధ్యత తనదేనని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నందకిశోర్ వ్యాస్ ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రి కె.టి.ఆర్.ను శాలువాకప్పి ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మంత్రి కె.టి.ఆర్. రోడ్డు షోకు విచ్చేసిన మహిళలందరికి తమ పార్టీ తరపున,నియోజకవర్గం తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు బి.ఆర్.ఎస్. పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరే టర్లు, పార్టీ నేతలు,కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

**మొదటి పేజి తరువాయి :** శ్రీ సిద్ధి వినాయక( గణేష్ టెంపుల్ ) దేవాలయం సందర్శించి బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ప్రత్యేక పూజలు చేసి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పార్టీ పథకాలు, హామీలు ఇస్తామని చెప్పడం తప్ప తెలంగాణపై ఉన్నటువంటి అప్పునేలా తీరుస్తారని చెప్పడం లేదన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఒక్కొక్కరిపై ఒక్క లక్ష ఇరవై వేల అప్పువుందని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పల నుండి తీర్చే పార్టీ బీజేపీ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తో గెలిచిన అభ్యర్థులు బీఆర్ఎస్ లో చేరడం ఖాయమని అన్నారు. కేంద్ర నిధులతో సైతం అభివృాఎద్ధి చేస్తానని తెలిపారు. దేశంలో బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చాక అస్సలు మతవిద్వేషాలు చెలరేగలేదని అన్నారు. ఎన్నో ఏండ్లుగా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల మాయమాటలు నమ్మొద్దని, కూకట్ పల్లి అభివృాఎద్ధి చేసి చూపిస్తానని ఒక్కసారి అవకాశం ఇవ్వండని ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు

## ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ రావాలి

**మొదటి పేజి తరువాయి :** పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు నీరు, డ్రైనేజీ, దోమలు, రోడ్లు, ట్రాఫిక్ తదితర సమస్యలు గురించి హన్మంత్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అపార్ట్మెంట్ వాసులు హన్మంత్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగేష్, మురళి, అబ్బూరి సాయి, ప్రసన్న కుమార్, రాజశేఖర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**మొదటి పేజి తరువాయి :** గీత వృత్తి పన్ను మాఫీ చేయడంతో పాటు, వృత్తిని మరింత ప్రోత్సహించే విధంగా అనేక చర్యలు చేపట్టామని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం పని చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు. తాను నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఎవరికి ఏ అవసరమొచ్చినా అన్ని వేళలో అండగా ఉంటాననే విషయం అందరికీ తెలుసన్నారు. తనను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి, గౌడ సంఘం ప్రతినిధులు రమేష్ గౌడ్, సురేష్ గౌడ్, సరితా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో బీఆర్ఎస్ పూర్తిగా విఫలం



**మొదటి పేజి తరువాయి :**

ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ కార్యక్రమంలో ఈటెల రాజేందర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి, ఎల్బీనగర్ బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి, కార్పోరేటర్‌లు ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని, పేదల సంక్షేమం కోసం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని దుస్తితి నెలకొన్నదన్నారు. అవినీతి, కమీషన్ల, నియంత పాలకు చరమగీతం పాడాలని ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు. కార్పోరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ సాహెబ్‌నగర్ అడ్డ బిజెపి గడ్డ అని ఈ ఎన్నికల్లో సామ రంగారెడ్డిని గెలిపించి ఎల్బీనగర్‌లో బిజెపి జెండా ఎగురవేస్తామన్నారు. అనంతరం ఈటెల రాజేందర్ సమక్షంలో సుమారు 4 వందల మంది గంగం ప్రేమ్‌నాద్, మేడాల సందీప్‌గౌడ్ ల ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకురాలు పొన్నూరు సాయి శిరీష, బిజెపి నాయకులు తడకమళ్ల విజయ్‌కుమార్, కొత్త రవీందర్‌గౌడ్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, బిజెపి నాయకులు కొంతం నవకిషోర్‌రెడ్డి, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మ రఘురామ్‌నేత, విష్ణువర్ధన్‌రావు, శరత్‌కుమార్, కాటం క్రాంతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి రాజీనామా చేసిన మొవ్వ సత్యనారాయణ

## కమ్మ సామాజికవర్గానికి ఒక్క టికెట్ కూడా కేటాయించలేదని విమర్శ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఎన్నికలకు ముందు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీజేపీకి షాక్ తగిలింది. బీజేపీకి సీనియర్ నేత మొవ్వ సత్యనారాయణ రాజీనామా చేశారు. ఆయనతో పాటు ఆయన వర్గానికి చెందిన పలువురు నేతలు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీజేపీలో సామాజిక న్యాయం లేదని విమర్శించారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18 లక్షలకు పైగా కమ్మ సామాజికవర్గానికి చెందినవారు ఉన్నారని... అయినా, ఒక్క సీటు కూడా కేటాయించలేదని దుయ్యబట్టారు. కమ్మ సామాజికవర్గానికి టికెట్ కేటాయించకపోవడం బాధను కలిగించిందని చెప్పారు. పార్టీ మారి వచ్చిన వ్యక్తికి కనీసం తమతో చర్చించకుండానే టికెట్ ఇచ్చారని విమర్శించారు. టికెట్ కేటాయించి ఇన్ని రోజులు గడుస్తున్నా ఇంత వరకు బీజేపీ హైకమాండ్ నుంచి తమకు ఎలాంటి హామీ లభించలేదని చెప్పారు. తనను నమ్ముకున్న నేతలు, కార్యకర్తల కోసం బీజేపీకి రాజీనామా చేశానని తెలిపారు. తన అనుచరులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని చెప్పారు.

# బూత్ కమిటీ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేయాలి

## శేరిలింగంపల్లి ఇంచార్జ్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : బూత్ కమిటీ సభ్యులందరూ కలిసి కట్టుగా పనిచేయాలని శేరిలింగంపల్లి ఇంచార్జ్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ రాయదుర్గం లోని ఎంఎస్ కన్వెన్షన్స్ లో బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శేరిలింగంపల్లి ఇంచార్జ్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎ న్నికల్లో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకమని అన్నారు. బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేయాలన్నారు. సంక్షేమ అభివృాఎద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలకుపై ఎత్తు లు వేస్తూ పార్టీ విజ యం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ గణేష్ ముదిరాజ్,శ్రీను పటేల్, గచ్చిబౌలి డివిజన్ ప్రెసిడెంట్ రాజునాయక్ మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు బూత్ కమిటీ ఇంచార్జ్ లు ,బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అలకాపురి సాయి మందిరంలో అకట్టుకున్న నేతి సిస్టర్స్ సంగీత కచేరి, సాయి సుచరిత బుర్ర కథ యక్షగానం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోకవర్గం అలకాపురి సాయి మందిరంలో సాయి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం నేతి సిస్టర్స్ చే నిర్వహించిన సంగీత కచేరి కార్యక్రమం ఆహుతులను ఆలరించింది. సంగీత కచేరి అనంతరం జి. రాము బృందం వారితత సాయి సుచరితం అనే బుర్రకథ యక్షగానం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆద్యంతం ఆసక్తికరంగా, వినోదాత్మకంగా సాగిన ఈ ప్రదర్శనను తిలకించిన ఆహుతులు కళాకారులను అభినందించకుండా ఉండ లేక పోయారు. బుర్రకథ గానంలను అందిస్తున్న జి. రాము బృందం దేశ విదేశాల్లో సైతం ఖ్యాతిని గడించారని, ఇంతకు ముందు డల్లాస్, మలేషియా, సింగపూర్, శ్రీ లంక, దుబాయ్, బెహరైన్ ప్రాంతాల్లో బుర్రకథను ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందారని నిర్వాహకులు తెలిపారు. ప్రదర్శన అనంతరం ఆలయ కమిటి సభ్యులు పి.వి.జి.కె మూర్తి, డా. విశ్వేశ్వర్రావు, కె.ఎల్.ఎన్ వీరేంద్ర, రాము కళాకారులను ఘనంగా సత్కరించారు.

# ఘనంగా చందానగర్ బీఆర్ఎస్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డి రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు,అభిమానుల మధ్య రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.,ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి గారితో కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన అసోషియషన్ సభ్యులు రఘునాథ్ రెడ్డిని శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా పార్టీకి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రవీందర్ రావు,,గురుచరణ్ దుబే, పబ్బా మల్లేష్ గుప్తా, ,ఓ.వేంకటేష్, పులిపాటి నాగరాజు,,అక్బర్ ఖాన్,అంజాద్ ఖాన్ ,యూసుఫ్,అవినాష్ రెడ్డి, నరేందర్ భల్లా పలు కాలనీల అసోషియషన్ సభ్యులు పాల్గొని రఘునాథ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## గుర్తు తెలియని మృత దేహం లభ్యం

మియాపూర్,మేజర్ న్యూస్ : గుర్తు తెలియని వ్యక్తి మృాఎతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..శనివారం ఉదయం తెల్లాపూర్ నుంచి గోపన్ పల్లి తండాకు వెళ్లే దారిలోని వజ్రం అస్టర్ హోమ్స్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి (50) పడి ఉన్నాడని పెట్రోలింగ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృాఎత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మృాఎతుని వేషధారణను బట్టి యాచకుడుగా అనారోగ్యంతో మరణించి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు గుర్తు తెలియని వ్యక్తి గా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి కళ్యాణం



ఎన్టీఆర్ స్టేడియంలో కోటిదీపోత్సవం 5వ రోజు వైభవంగా నిర్వహించారు. కర్ణాటక హల్దీపురం మఠం వామనాశ్రమం స్వామీజీ రితేశ్వర స్వామి,అరుణాచలం మాధవి-ప్రవచనామృతం,శ్రీనరసింహస్వామి రక్షాకంకణ పూజ, నృసింహ విగ్రహాలకు రక్షా కంకణ పూజ,సింహాచలం శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామికళ్యాణం నిర్వహించి అనంతరం శేష వాహనంపై దేవతనలు ఊరేగించారు. **-ముషీరాబాద్,మేజర్న్యూస్**

## ప్రణీత్ గ్రూప్ ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్ట్ ప్రణవ్ ఇక్సోరా ప్రాజెక్ట్ గ్రాండ్ లాంచ్



సోమాజిగూడా/మేజర్ న్యూస్: రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామిగా దూసుకుపోతున్న ప్రణీత్ గ్రూప్ తన నూతన ప్రాజెక్ట్ ఇక్సోరా ను గ్రాండ్ గా లాంచ్ చేసింది, ప్రీమియం హై-రైజ్ అపార్ట్మెంట్స్ ను జే.ఎన్.టి.యూ లో నిర్మిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో ఈ ప్రాజెక్ట్ ఆవిష్కరణ బ్రోచర్ లాంచ్ అట్టహాసంగా జరిగింది. నరేంద్ర కుమార్ కామరాజు- మేనేజింగ్ డైరెక్టర్ ప్రణీత్ గ్రూప్ కంపెనీ డైరెక్టర్లు - దినేష్ రెడ్డి సప్పిడి, ఆదిత్య కామరాజు నర్సి రెడ్డి సప్పిడి, సందీప్ రావు మాధవరామ్, కే వీ యస్ నర్సింగరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విలాసవంతమైన లగ్జరీ ప్లాట్స్ ని నిర్మిస్తుంది ప్రణీత్ గ్రూప్. 8.31 ఎకరాల విస్తీర్ణంలో అందమైన, కళాత్మక తో కూడిన ఇళ్లను రూపొందిస్తుందని నరేంద్ర కుమార్ రాజు తెలియజేశారు.



భోలక్పూర్ డివిజన్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్ఛార్జ్గా ముషీరాబాద్ కు చెందిన గౌరీశంకర ఆలయ కమిటీ ఛైర్మన్ పార్టీ సీనియర్ నాయకుడు పులిగిళ్ల శ్రీధర్ చారిని పార్టీ నియమించింది. ఈమేరకు ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. తనకు ఈ అవకాశం రావడం పట్ల శ్రీధర్చారి హర్షం వ్యక్తం చేసారు
.-ముషీరాబాద్మేజర్న్యూస్

# చంపాపేట్ డివిజన్‌లో జోరుగా సాగుతున్న బిజెపి ప్రజా ఆశీర్వాద ప్రచారం

- సర్కారు వైఫల్యాలే బిజెపి గెలుపుకు బాటలు వేస్తున్నాయి
- చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: శనివారం ఉదయం ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో చంపాపేట్ ఓల్డ్ విలేజ్, కటిక బస్తి, కుమ్మరి బస్తి, జాల బస్తీ, ఏడ బస్తీ, అర్జున బస్తీ, రెడ్డి బస్తి, మాంకాలమ్మ తోట ప్రాంతంలో బిజెపి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి. గడప గడపకు కమలం గుర్తు పై ఓటు వేసి బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి ని ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వంగా మాట్లాడుతూ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్రలో బిజెపి కి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ్ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, గూడూరు అవినాష్ రెడ్డి, యోగిరాజ్, భానుక రమేష్, రాజేష్, రాంపురం శ్రీనివాస్, అనిల్, కళ్యాణ్, విష్ణు, దొబ్బ శ్రీనివాస్, అంజి, రామాంజి, జయంత్, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్, కార్తీక్, మనీష్, బాలం నాగేష్, బసంత్, గిరి, శైలజ మరియు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులులు పాల్గొన్నారు.

# బండారి లక్ష్మారెడ్డి సమీక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరిన మైనార్టీ నేత షర్ఫుద్దీన్

- 300 మంది అనుచరులు, మహిళలు
- రాగిడి లక్ష్మారెడ్డి, గడ్డం రవికుమార్‌ల ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్‌లో చేరిక

ఉప్పల్ మేజర్ న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ డివిజన్ రామంతపూర్ లో బి.ఆర్.ఎస సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి, గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస పార్టీలో మైనార్టీ నేత షర్ఫుద్దీన్( షబ్బు), తో పాటు పెద్ద ఎత్తున మహిళలు 300 మంది కార్యకర్తలు బి.ఆర్.ఎస పార్టీలో చేరారు. ఎక్కడికి పోయినా పెద్ద ఎత్తున కార్యకర్తలు బి.ఆర్.ఎస పార్టీలో చేరుతున్నారని ఇదే తమ గెలువు చిహ్నమని ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఉప్పల్ నియోజకవర్గని అన్ని రంగాల్లో ఎంతో అభివృఎద్ధి చేసిందన్నారు .అభివృఎద్ధిని చూసే ప్రజలు తమకు ఓటు వేస్తారని ఆయన అన్నారు. అను ఎమ్మెల్యే కాకముందే ఉప్పల్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ తిరుగుతో 40 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. గెలిచిన వెంటనే అభివృఎద్ధి పనులు ప్రారంభిస్తావని వివరించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస సీనియర్ నేతలు అరటికాయల భాస్కర్, ఆకుల మహేందర్ ,శ్రీకాంత్ గౌడ్, సర్వ బాబు యాదవ్, ఎం.డి ముస్తాక్, తంబీటి నరేష్, జాంగిర్, చిన్నారావు, రాజు, రత్నాకర్ రెడ్డి, జె.బి సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ డివిజన్‌లో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



ఉప్పల మేజర్ న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. తాజాగా యువత ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఆదుకునే పరమేషన్నను గెలిపించుకోవాలన్న ఉద్దేశ్యంతో కాంగ్రెస్ లో చేరామని, పరమేషన్న గెలిస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. యువతను పార్టీలోకి ఆహ్వానించిన పరమేశ్వర్ రెడ్డి , వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేష్ రెడ్డి మాట్లాడుతూ మీ సహకారంతో ఉప్పల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురేస్తానని అన్నారు, తనమీద పార్టీ మీద నమ్మకంతో తమందరు కాంగ్రెస్లో చేరడం ఎంతో సంతోషమని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరికి అండదండగా ఉంటుందని తెలిపారు



గాంధీనగర్ డివిజన్‌లో బీజేపీ కార్యాలయాన్ని ముషీరాబాద్ అభ్యర్థి పూసరాజు ప్రారంభించారు. నియోజకవర్గంలో అన్నిస్థానాల్లో బీజేపీ కార్పొరేటర్లు ఉండటంతో పాటు ఎంపీ స్థానం కూడా బీజేపీ ఖాతాలోనే ఉండటంతో ఇక ముషీరాబాద్ ఎమ్మెల్యే స్థానాన్ని కూడా కైవసం చేసుకోవాలని పూసరాజు పార్టీశ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావనీ వినయ్‌కుమార్, సీనియర్ నేత వినయ్‌కుమార్,రత్నసాయిచంద్ డివిజన్ అధ్యక్షుడు,బుర్రరాజ్‌కుమార్,పూస శ్రీకృష్ణ, మద్దూరి శివాజీ ,బుర్రారాజ్‌కుమార్, ,శ్రీకాంత్ ముత్యాలు,చిన్నా,శ్రీను, బాలకృష్ణ, , ఉమేశ్, సురేశ్,నవీన్‌కుమార్, రాజు, అశోక్‌యాదవ్, వంజరి నవీన్, నర్సింహా, హన్మంతు,కుమార్,యాదగిరి,సంతోశ్, చామర్తి వాణీశ్వరశాస్త్రి, తులసి, మంగమ్మ, సంధ్యారాణి,స్వప్న, పూర్ణలు పాల్గొన్నారు. **.-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**



ముషీరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి పూసరాజు ఇంటింటి ప్రచారం చేసారు. బీజేపీని గెలిపించాలని ప్రజలను పూసరాజు కోరారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# 'అర్బన్‌రైజర్స్ హైదరాబాద్' ప్రారంభం

- ఇది సిటీ సొంత టీ20 క్రికెట్ టీమ్
- సినీ నటుడు విక్టరీ వెంకటేష్ చేతుల మీదుగా జెర్సీ ఆవిష్కరణ
- ఈనెల 21న్ మొదటి మ్యాచ్



హైదరాబాద్, నవంబర్ 18, 2023: లెజెండ్స్ లీగ్ క్రికెట్ (ఎల్ ఎల్ సీ) టోర్నమెంట్2023 కోసం 'అర్బన్‌రైజర్స్ హైదరాబాద్'ను అర్బన్‌రైజ్, ట్రైడెంట్ పవర్ హైదరాబాదులో శనివారం ప్రారంభించాయి. ఈ సందర్భంగా లెజెండ్స్ లీగ్ క్రికెట్ జెర్సీని సినీ నటుడు విక్టరీ వెంకటేష్ ఆవిష్కరించారు. మొదటి మ్యాచ్ నవంబర్21, 2023న ప్రారంభమవుతుంది. ఈ టోర్నమెంట్ స్టార్ స్పోర్ట్స్, డిస్నీ+హాట్ స్టార్లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. స్టేడియంలో మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించవచ్చు. ఈ జట్టుకు మిస్టర్ ఐపీఎల్ సురేష్ రైనా నేతృఎత్వం వహిస్తున్నారు. మాజీ క్రికెటర్నిఖిల్ చోప్రా కోచ్ గా వ్యవహరించనున్నారు. లెజెండ్స్ లీగ్ క్రికెట్ ఐపీఎల్ కాకుండా దేశంలో ఉన్న ఏకైక జాతీయ టీ20 ఫార్మాట్ టోర్నమెంట్. అర్బన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో భారతీయ, అంతర్జాతీయ ఆటగాళ్లు కలరు. వీరిలో మార్టిన్ గప్టిల్, డ్వేన్ స్మిత్, పీటర్ ట్రెగో, చమర కపుగెదెరా, స్టువర్ట్ బిన్నీలతో సహాప్రజ్ఞాన్ ఓజా, తిరుమలశెట్టి సుమన్, సుదీప్ త్యాగితో పాటు నగరానికి చెందిన వారు కూడా లైనప్‌లో ఉన్నారు. ఈ సందర్భంగా దక్షిణ భారతదేశంలో అతిపెద్ద రియల్ ఎస్టేట్ డెవలపర్స్, జట్టు సహ యజమాని, అర్బన్‌రైజ్ చైర్మన్, ఎండీ మనోజ్ నంబూరు మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి సొంత క్రికెట్ జట్టును అందించడం గర్వంగా ఉందన్నారు. మా కస్టమర్ల కోసం అధిక నాణ్యత గల ప్రాజెక్ట్‌ల ద్వారా ఇప్పటివరకు చూపించిన మా నిబద్ధతను ఇది పటిష్టం చేస్తుందన్నారు. జెర్సీలోని రంగులు శక్తి, గెలవాలనే అభిరుచిని సూచిస్తాయని తెలిపారు.

**అర్బన్‌రైజ్ గురించి** అర్బన్‌రైజ్ దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద రియల్ ఎస్టేట్ డెవలపర్ 9,600 పైగా ఇళ్లను డెలివరీ చేసింది. ఈ సంస్థకు 72 మిలియన్ చదరపు అడుగులు రూ.51 వేల కోట్ల రియల్ ఎస్టేట్ పోర్ట్‌ఫోలియోతో ఉన్న ప్రాజెక్ట్‌లు కలవు. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఆర్థిక సంస్థలు నిధులు సమకూరుస్తున్నాయి.

# నా ఓటు మాధవరం కృష్ణారావుకు

- నా మద్దతు కల్వకుంట్ల చంద్రశేఖర రావు
- అందుబాటులో ఉండే నాయకునికి ఓటెయ్యాలి
- ప్రజా సమస్యలు పరిష్కరించు కావాలి
- సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు
- ఉప్పల గోపాల రావు



కె.పి.హెచ్.బి. కాలనీ, మేజర్ న్యూస్: నా ఓటు బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావుకేనని సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ నాయకులు ఉప్పల గోపాల రావు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించే నాయకునిగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు పేరు ప్రతిష్ట సంపాదించారని అన్నారు. అందుకే తాను తన ఓటు బి ఆర్ ఎస్ అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావుకు వేస్తానని స్పష్టం చేశారు. అదేవిధంగా తెలంగాణ తీసుకొచ్చిన నాయకునిగా ఉద్యమ నాయకుడు అప్పుడు బంగారు తెలంగాణను అభివృాఎద్ధి చేస్తున్న తెలంగాణ సీఎం కేసీఆర్ కు తన పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృాఎద్ధి చెందుతుందని పౌరులందరూ టిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి మరొక్కసారి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. లౌకికవాదానికి ప్రతీకగా పనిచేస్తున్న కేసీఆర్ నాయకత్వాన్ని రాష్ట్రంలోని అన్ని వర్గాలు కులమతాలకు ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరూ మద్దతు తెలిపాలని కోరారు.

# ముఠా జయసింహ యువసేన 'యూత్ సమ్మిట్' బంపర్ హిట్...!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :బీఆర్ఎస్ యువనేత ముఠాజయసిసంహ 'యూత్ సమ్మిట్' బంపర్ హిట్ అయ్యింది. ముషీరాబాద్‌లోని యువనేతలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. హెరిటే జ్ ఫంక్షన్‌హాల్లో జరిగిన ఈ యువ సమ్మేళనం యువసేన నిర్వహించింది. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తనయుడు ముఠాజయసింహ ఆధ్వర్యంలో ఆయన అభిమానులు 'యువసేన'స్వ చ్ఛంధసంస్థ ను పదేళ్ళుగా నిర్వహిస్తు న్నారుఏ. బీఆర్ఎస్ పార్టీకి సమాంతరంగా యువసేన సమాజసేవాకా ర్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తుంది. నగరంలో వానలువరదలు వచ్చిన్నప్పుడు బాధితులను ఆదుకున్నారు. కరోనా సమయంలో నిత్యావసర సరుకుల పంపిణీ, పేదలకు ఆర్థిక సహాయం అందించారు. ఎవరు ఆపదలో ఉన్నావారికి అండగా యువసేన నిలిచింది. ఎమ్మెల్యేకి రక్షణ కవచంగా నిలిచింది యువసేన. నియోజకవర్గంలో బాధితులకు అండగా నిలిచింది.యూప్‌సమ్మిట్‌లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువనేత ముఠాజయసింహ,మన్నె క్రిశాంక్ (మినరల్ కార్పొరేషన్ ఛైర్మెన్),తలసాని సాయికిరణ్ ( సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్),వీ.శ్రీనివాస్‌రెడ్డి (రాంనగర్ మాజీ కా),పి.విషు(మాజీ ఎమ్మెల్యే),ఎక్కాల నందు (నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడు), సంగిశెట్టి జగదీశ్వర్ రావు,ఎన్ఆర్ఐ అనిల్ కూర్మాచలం,.షరీఫుద్దీన్,మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేశ్ ,ఎం.పద్మాప్రభాకర్,,వల్లాల శ్రీనివాస్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు .ఒక్కొక్క యువకుడు 100మంది ఓటర్లతో ఓటువేయించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఎన్నకల వేళ పూర్తి అప్రమత్తంగా ఉంటూ ,తమ డివిజన్లలో ఇంటింటికి ప్రచారం చేయాలని , ముసీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్‌కు ఓట్లుపడేలా వ్యూహాత్మకంగా,ప్రణాళికతో యువకులు పనిచేయాలని వక్తలు కోరారు.ముఠాజయసింహ మాట్లాడుతూ నియోజక వర్గంలో అభివృద్ధి సంక్షేమం ప్రజలకు అందేలా చూస్తుంది బీఆర్ఎస్ యువసేన యువకులేనని, తన ప్రగతికి,నియోజవర్గం ప్రగతికి యువతే కీలకమని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్ విజయానికి కృషిచేయాలని కోరారు. గెలుపు ఖాయమని,అధిక మెజార్టీతో ముషీరాబాద్‌లో బీఆర్ఎస్ ను గెలిపించి సీఎంకు కానుకగా ఇవ్వాలని ముఠాజయసింహ యువతను కోరారు. 1200కోట్ల బడ్జెట్‌తో నియోజకవర్గంలో పూర్తి అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. కారుగుర్తుకు ఓటువేసి ప్రజలు బీఆర్ఎస్‌ను ముషీరాబాద్‌లో గెలిపించేలా యువత దోహదపడాలని దిశానిర్దేశం చేసారు.సోషల్‌మీడియాను కూడా సక్రమంగా ఉపయోగించుకోవాలన్నారు.సౌత్ ఇండియాలో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను ప్రజలు గెలిపించుకోవాలన్నారు. ఈ పదిరోజులు యువసేన నూరుశాతం నియోజకవర్గంలో అన్ని డివిజన్లలో మెజార్టీ సాధించేలా ఓటర్లకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.పెద్దసంఖ్యలో మహిళలు,యువతులు కూడా యూత్‌సమ్మిట్‌లో పాల్గొన్నారు. నాయి నినర్సింహ్మారెడ్డి ఫౌండేషన్ యువకులు కూగా ఈ సమ్మిట్‌లో సంఘీభావంగా పాల్గొన్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# ఈనెల 26న కార్తీక వనభోజన మహెూత్సవం



సోమాజిగూడా/మేజర్ న్యూస్: రాయలసీమ సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలకు అందించడం, జీవనోపాధి కోసం నగరానికి వచ్చిన సీమ వాసులను ఐక్యం చేసేందుకు ఈనెల 26న మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్ లో కార్తీక వనభోజన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రేటర్ రాయలసీమ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐపీఎస్ అధికారి హనుమంత రెడ్డి తెలిపారు. పంజాగుట్టలని అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన పోస్టర్ ను అసోసియేషన్ నాయకులు రాఘవ్, సుబ్బారెడ్డి రాజశేఖర్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల క్రితం మహానగరానికి వలస వచ్చి లక్షలాదిమంది రాయలసీమ వాసులు ఇక్కడే స్థిరపడ్డారని అన్నారు. అలాంటి వారందరినీ ఐక్యం చేయడంతో పాటు రాయలసీమ విశిష్టత అక్కడి సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే లక్ష్యంతో దీన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జస్టిస్ లక్ష్మారెడ్డి హాజరవుతారని చెప్పారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారిని ఘనంగా సన్మానిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ చౌదరి, రఘునాథ్ రెడ్డి నరసింహారెడ్డి శ్రీనివాస్ రెడ్డి బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నీతి నిజాయితీ నాయకుడిగా అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి

## ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనీతి, నిజాయితీ నాయకుడిగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని తనను ఆశీర్వదించాలని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కి గౌడ్ కోరారు. జనానికి - ధనానికి మధ్య పోటీ జరుగుతుందని ప్రజలు ఈ గట్టున ఉంటారో తేల్చుకోవాలన్నారు. తనది సాధా సీదా జీవితమని, 20 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి మరకలు లేకుండా నీతిగా, నిజాయితీగా స్వచ్ఛమైన రాజకీయాలు చేస్తున్న తనపై విశ్వాసం ఉంచి గెలిపిస్తారని యాష్కి ఆశాభావం వ్యక్తం చేశారు. వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్ ఆధ్వర్యంలో అభ్యుదయనగర్‌లో జరిగిన వివిధ కాలనీల వాసుల సమావేశంలో మధు యాష్కి గౌడ్ పాల్గొని తనతో పాటు తన మద్దతు దారులపై అక్రమ దాడులు చేస్తు ప్రచారాన్ని అడ్డుకోవడమే కాకుండా అనుమతి ఉన్నప్పటికి ప్రచార రథాలను గల్లిలో తిరగకుండా పోలీసు, ఎన్నికల యంత్రాగాన్ని వినియోగించుకొని అధికార పార్టీ నాయకులు భయ భ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలో చేసినా ప్రజల విశ్వాసం ఉన్న తన గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రామ్‌రెడ్డినగర్‌కాలనీ, క్రిస్టియన్ కాలనీ, నాగార్జున కాలనీ, హస్తినాపురం ఈస్ట్, అభ్యుదయ నగర్ కాలనీ, జనప్రియనగర్ కాలనీలలో యాష్కి పర్యటించి కాలనీ వాసులను కలిసి అభివృద్ధి సంక్షేమం కోసం తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బెల్లయ్యనాయక్, స్వర్ణమాధవి, మన్సూర్‌అలీ, ప్రకాష్, శ్రీను, లడ్డు, కవిత, భాను, రత్నకుమారి, మల్లేష్‌గౌడ్, సత్తయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలే నన్ను గెలిపిస్తాయి

## ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

### అభివృద్ధి చేశాను - ఆశీర్వదించండి : ఎమ్మెల్యే దేవిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో వేల కోట్ల రూపాయల నిదులు వెచ్చించి దేశంలోని ఏ నియోజకవర్గం లేని విధంగా ఎల్బీనగర్‌ను తీర్చి దిద్దానని తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిదిలోని వైదేహినగర్ నార్త్ కాలనీ, వేదేహినగర్, విజయపురి కాలనీలలో జరిగిన కాలనీల వాసుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంతో పాటు చైతన్యనగర్ కాలనీలో జరిగిన రోడ్డు షో కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని గత అయిదు సంవత్సరాలుగా తాను చేసిన అభివృద్ధి తనను గెలిపిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఎల్బీనగర్‌ను మరింత అభివృద్ధి చేసి రోల్ మోడల్‌గా తీర్చి దిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, డివిజన్ బీఆర్ఎస్ అద్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, నాయకులు అనిల్‌చౌదరి, సామ బుచ్చిరెడ్డి, సుమన్‌గౌడ్, పోగుల రాంబాబు, రాఘవేందర్‌రావు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల కల్పనలో భారాస విఫలం : డాక్టర్ కోటా నీలిమ

సనత్‌నగర్, మేజర్‌న్యూస్: ఉద్యోగాల భర్తీ సహా ఉపాధి కల్పనలో విఫలమైన బారాస ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగులను మోసగించిందని సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ ప్రకటన తేదీలను ముందే ప్రకటించినా ఘనత కాంగ్రెస్‌కు దక్కుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సనత్ నగర్ డివిజన్‌లోని కాలనీలో డాక్టర్ కోటా నీలిమ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటా నీలిమ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చూసి ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. పడుకో బలహీన వర్గాల అభ్యున్నతికి మేనిఫెస్టో పెద్దపీట వేసిందని ప్రకటించారు. మేనిఫెస్టో కమిటీ సభ్యురాలిగా తన అనేక సూచనలను మేనిఫెస్టోలో తెలిపారు. నగరం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు తెలిపారు. ★ రాంగోపాల్ పేట్ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్, సురేష్, ఉషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో భాగంగా డాక్టర్ కోటా నీలిమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటా నీలిమ మాట్లాడుతూ.. తెల్ల రేషన్ కార్డు గల వ్యక్తులకు ఇంటి పన్నులలో రాయితీ ఉంటుందని ప్రకటించారు.





ముషీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ పాదయాత్ర నిర్వహించారు. ఫిష్ మార్కెట్, కుమ్మరబస్తీ, ఫ్రెండ్స్‌కాలనీ, మోహన్‌నగర్,బ్రహ్మంగారి టెంపుల్, చర్చిగల్లి, బాప్టిస్ట్ చర్చిగల్లీ, ప్రాంతాల్లో అంజన్ పాదయాత్ర చేసారు. హస్తం గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు.రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని అంజన్ పేర్కొన్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# కూకట్‌పల్లిలో ఎగిరేది జనసేన జెండానే

- కూకట్‌పల్లిలో గెలుపొంది పవన్ కళ్యాణ్ గిఫ్ట్ ఇద్దాం
- ఇతర కులస్తులను కలుపుకొని జనసేన జెండా ఎగరేద్దాం
- బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్
- కూకట్‌పల్లి నియోజకవర్గం సెటిలర్ల గడ్డ జనసేన అడ్డా
- కాపు సంఘం నేతలు ఉమామహేశ్వరరావు, హెచ్ ఎన్ మూర్తి, నారాయణరావు, గంధం కరుణాకర్ నాయుడు,
- భారీగా తరలివచ్చిన కాపు సంఘాల ప్రతినిధులు
- అందరిని మమేకం చేసిన ఎల్ రాజా









కూకట్ పల్లి నియోజకవర్గం లో జనసేన జెండా ఎగురవేసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు బహుమతిగా ఇద్దామని బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. శనివారం హౌసింగ్ బోర్డ్ ఫంక్షన్ హాల్ లో కావుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. పాల్గొన్న ప్రముఖ నాయకులు రెచ్చగొట్టే విధంగా ఉపన్యాసాలు ఇచ్చారు. కూకట్ పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ బలపరిచిన జనసేన అభ్యర్థి ప్రేమ్ కుమార్ కుల పెద్దలను అందరిని కలువలేకపోయాను క్షమించండని కావు కులస్తులకు విజ్ఞప్తి చేశారు.జన సేన సీటు తీసుకు వచ్చాను,గెలిపించే బాధ్యత కావు కులస్తులదేనని అన్నారు. ప్రపంచమంతా కూకట్ పల్లి వైపే చూస్తోంది. గాజు గ్లాస్ గుర్తుపై ప్రచారం చెయ్యాలని కోరారు. ఇతర కులస్తులను కలువుకొని పోవాలని పిలువునిచ్చారు. ప్రత్యర్థులు ఆర్థికంగా బలమైన అభ్యర్థులు మనం గెలుస్తాం.మేజారిటి కోసమే ప్రయత్నించాలి. బెదిరింవులకు కావువాడు బెరిపోడు, కలిసికట్టుగా ఉందాం ఎవడు ఏమి పీకలేరని జన సేన ను గెలిపించి పవన్ కళ్యాణ్ కు గిఫ్టుగా ఇవ్వాలని కోరారు సమావేశానికి యాల్ల వర ప్రసాద్ సభాధ్యక్షునిగా వ్యవహరించారు. 26 కులాల ప్రతినిధి హేమ సుందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తమ 26 కులాలను అన్యాయంగా బీసీ జాబితాలో నుండి ఓసి జాబితాలోకి మార్చాలని ఆవేదన వ్యక్తం చేశారు. తాము రాబోయే ఎన్నికల్లో బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను గెలిపించుకొని తమ 26 కులాలను తిరిగి బీసీ జాబితాలో కల్పించేంతవరకు అభిప్రాంతంగా పోరాటం చేస్తామన్నారు.

26 కులాలు ప్రధినిధి ఉమా మహేశ్వర రావు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాట్లాడుతూ 425 సంవత్సరాల క్రితం పరిపాలించారని ఇది కావు పరిపాలన అధ్యక్షతకు చిరునామా పౌరుషానికి నిదర్శనం అన్నారు. శ్రీ కృష్ణ దేవరాయలు గా వుట్టిన వాడే పవన్ కళ్యాణ్ అని స్పష్టం చేశారు. ప్రస్తుతం తెలంగాణలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన కు మద్దతు ఇవ్వకుండా మోసం చేస్తే ఇక్కడ తెలుగు దేశం వాళ్లు జన సేన మోసం చేస్తే ఆంధ్ర ప్రదేశ్ లో టిడిపికి వుట్టగతులు ఉండవు అని హెచ్చరించారు. కావు సంఘం సీనియర్ నాయకులు హెచ్ ఎన్ మూర్తి మాట్లాడుతూ అందరం ఐక్యతతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా సూచించారు. బిజెపి నాయకులు గంధం యేసు రాజు మాట్లాడుతూ కేసీఆర్ మమల్ని వాడుకొని మోసం చేశారు, ఒక్క సీటు పై దృఎష్టి పెడితే 45 సీట్లు ఒడిస్తాం అని హెచ్చరించారు.కూకట్ పల్లి అడ్డా జన సేన అడ్డా అని అన్నారు.బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పొత్తులో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం సీటు జనసేనకు ప్రకటించిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను భారీ ఆదిక్యంతో గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. కావు సంఘం సీనియర్ నాయకులు పరసా



పరమేశ్వర రావు మాట్లాడుతూ కావు కులస్తుడు ఎవరైనా సమాజం కోసం సమాజ హితం కోసం పని చేస్తారని గుర్తు చేశారు రాబోయే ఎన్నికల్లో కూకట్పల్లి నుండి పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను గెలిపించాలని కోరారు. బిజెపి, బిఎంఎస్ నాయకులు ఐడిపిఎల్ నారాయణరావు మాట్లాడుతూ ప్రస్తుతం కురుక్షేత్ర యుద్ధం జరుగుతోందని, ఆ యుద్ధంలో విజయమో వీర స్వర్గమో అనే విధంగా పోరాటం చేసి గెలుపొం దాల్సిన అవసరం ఉందని అన్నారు. కూకట్ పల్లి నియోజ కవర్గంలో ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గెలుపొందితే రాబోయే భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ ంలో మంత్రిగా ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. దానికోసం కావు కులస్తులు రాత్రింబవళ్లు కష్టపడి మనందరితోనే కాదు ఇతర వారితో కూడా ఓట్లు వేయించి భారీ ఆదిక్యంతో ప్రేమ్ కుమార్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆనంద్ రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ జనతో జనసేనతో పొత్తుతో ఉందని తెలంగాణలో సైతం తెలుగుదేశం పార్టీ శ్రేణులు జనసేనకు మద్దతు పలకాలని కోరారు. లేని పక్షంలో భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీకి తగిన శాస్తి చెప్పాలని



కావు వారికి పిలువునిచ్చారు. తగ్గేదేలే అంటూ రెచ్చగొట్టే ఉపన్యాసం జన సైనికులు ప్రేమ్ కుమార్ ను గెలిపించాలని కోరారు. తెలంగాణ కావు సంఘం అధ్యక్షులు గంధం కరుణాకర్ నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది కావు కులస్తులు ఉన్నప్పటికీ రాజకీయ అవకాశాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు రాజకీయంగా అవకాశం వచ్చిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను అందర ఐక్యతతో జనసేనకు ఓటు వేసి గెలిపించుకోవాలని పిలువునిచ్చారు. జన సైనికులు ప్రేమ్ కుమార్ ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కావు సంఘం నాయకులు పెన్నాడ వెంకట సత్యనారాయణ, సమ్మెట నరేందర్, బిజెపి నాయకులు బంధా విశ్వేశ్వరరావు, సినీ నటుడు శ్రీహరి సోదరుడు శ్రీనివాస్ రావు,జన సేన నాయకులు కొల్లా శంకర్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు తేళ్ల హరికృాఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

**అలరించిన సాంస్కృాతి కార్యక్రమాలు :** కావు ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృాతి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. జూనియర్ పవన్ కళ్యాణ్ పలు మాటలకు, డైలాగ్ లకు చప్పట్లు కొట్టారు. అదేవిధంగా రామ్ చరణ్ నటించిన మగధీర సినిమాలోని సన్నివేశాలను మిత్రబింద, శ్రీహరి, రామ్ చరణ్ ను డైలాగ్ లు ప్రేక్షకులకు ఆకట్టుకున్నాయి. అనంతరం నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది.

**ధనశ్రీ అద్భుత నాట్యం :** ఆంధ్ర కావు ఆత్మీయ కలయిక సందర్భంగా నిర్వహించిన సాంస్కృాఎతిక కార్యక్రమాలలో భాగంగా పి.నర్సింహ స్వామి లక్ష్మీ దేవి దంపతుల కుమార్తె ధనశ్రీ చేసిన భరతనాట్యం అందరిని ఆకట్టుకుంది. భరతనాట్యంలో భాగంగా నడుముకు రింగు సైతం తిప్పుతూ చేసిన నాట్యం అందరిని అలరించగా సభికులు చప్పట్లతో మార్మోగించారు.

## ప్రతి నోట కాంగ్రెస్ గెలుపు మాట రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజాధరణ పెరుగుతోందని, ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ గెలుపొందుతుందని అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో బవ్యస్ అపార్ట్మెంట్, ఈశ్వర్ విల్లాస్ కాలనీలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్స్ పార్టీ యొక్క హామీలను తప్పక నెరవేరుస్తామని, తెలువుతూ బిఆర్ఎస్ వారు ప్రవేశ పెట్టినా ఏ ఒక్క హామీ అయిన వూర్తి చెయ్యని వారిని నమ్మవద్దని అన్నారు. ఈ సారి కాంగ్రెస్ కు అవకాశమిస్తే ప్రతి సమస్యలను తీరుస్తామని, మన విజయము ఖాయమని అన్నారు. భారీ చేరికలు చూసి భవ్యస్ ఆనందం కమిటీ సభ్యులు సభను ఏర్పాటు చేయటం, నాకు మద్దతుగా హామీ ఇవ్వడం ఆనందముగా ఉందని వారికి ధన్యవాదాలు తెలిపారు. నిజాంపేట్ నుండి ఇంత పెద్దయెత్తున మద్దతు ఇవ్వడం ముఖ్యంగా సోదరుడు కొలను శ్రీనివాస్ రెడ్డి నాతో నిలవటం నాకు సగం విజయం సాధించినట్టు ఉందని హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రచారంలో భాగముగా భవ్యస్ ఆనందం కమిటీ సభ్యులు, శంకరా చారి, జూలకంటి లక్ష్మ రెడ్డి, శ్రీశైలం యాదవ్, ప్రవీణ్ రెడ్డి, క్రాంతి, మధు రెడ్డి, నర్సింహా యాదవ్, మహేష్ యాదవ్, టి.మహేందర్ రెడ్డి, మాణిక్య రెడ్డి, కేఎస్ఆర్ టీమ్ మెంబెర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌కు బ్రహ్మరథం పట్టిన జియాగూడవాసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ శనివారం జియాగూడ డివిజన్‌లోని ఇందిరానగర్,2జె బస్టాప్,గంగానగర్,కమ్‌రేకి గుమ్మస్,పుగట్‌నగర్, ఇమాంపురా, డోర్‌బస్తీ తదితర ప్రాంతాల్లో కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ బస్తీల్లో పాదయాత్రచేసి, స్థానిక ప్రజలనుకల్సి వచ్చే ఏన్నికల్లో మజ్లీస్ పార్టీకే ఓటువేసి,తనను మరోసారి గెలిపిస్తే, తాను స్థానిక ప్రజలకు ఎంతో రుణపడి ఉండి, బస్తీ సమస్యలన్ని పూర్తిగా పరిష్కరిస్తానని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌కు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్పొరేటర్లు, నాయకులు సమద్ వార్సీ,ఆల్ సలీమ్,మహ్మద్ ఫారూఖ్,కాలియా పహిల్వాన్,హరిసింగ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న పి . విజయ రెడ్డి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఇందిరానగర్, బంజారాహిల్స్ (జూబ్లీహిల్స్ డివిజన్) లోని రోడ్ నెంబర్ 2, లో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ, బి ఆర్ ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బందు, మైనారిటీ బందు , పథకాలను బి ఆర్ ఎస్ బంధు లాగా బి ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలకు ఇచ్చుకుంటున్నారని , ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా చేసాడు అని బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇస్తామని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని, విజయ రెడ్డి గుర్తు చేశారు. గౌరవ పార్లమెంటు సభ్యురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసినటువంటి 6 గ్యారెంటీల కరపత్రం ద్వారా నియోజకవర్గం ప్రజలకు తెలిసేలా చేశారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు , పలు డివిజన్ల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా -ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



ఉప్పల మేజర్ న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఉప్పల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు , మీ ప్రభాకర్ ప్రజల మనిషి. నిత్యం ప్రజల్లో వుంటాడు. మీ వెంటే వుంటాడు. అన్ని వేళలా మీకు అండగా వుంటాడు. నన్ను గెలిపించండి. అసెంబ్లీకి పంపండి. గతంలో చేసిన అభివృద్ధి మళ్ళీ చూపిస్తా. ఆగిపోయిన అభివృద్ధి పూర్తి చేస్తా. కేంద్రం నుంచి కూడా నిధులు తెస్తా. ఉప్పల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ బిజెపి అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా శనివారం ఉదయం స్వరూప నగర్ లో వున్న కరిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిలకా నగర్ చౌరస్తాలో వున్న స్వామి వివేకానంద విగ్రహాన్ని, పరిసరాలను శుభ్రం చేశారు. స్వామి వివేకానందకు పూలమాల వేశారు. అక్కడి నుంచి చిలకా నగర్ లో పాదయాత్ర చేపట్టారు. వేలాది మంది అభిమానులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తోడు రాగా ఉత్సాహవంతమైన వాతావరణంలో ప్రభాకర్ పాదయాత్ర సాగింది. వివిధ కాలనీలలో ప్రచారం సాగించారు. గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఆయన వెళ్ళిన ప్రతి గడపలో మహిళలు ప్రభాకర్ కు మంగళ హారతులతో స్వాగతం పలకడం గమనార్హం. తప్పకుండా ప్రభాకర్ కే మద్దతు పలుకుతామని వారు చెప్పడం విశేషం. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. అయితే ఓటును అమ్ముకోవద్దని కోరారు. ఓటు అమూల్యమైనది. ఎంతో పవిత్రమైనది. అభివృద్ధి జరగాలంటే ప్రజలు తమ ఓటును నిష్పక్షికంగా వినియోగించుకోవాలని సూచించారు. అప్పుడే అభివృద్ధిపై నాయకులను నిలదీసేందుకు అవకాశం వుంటుందని ప్రజలను చైతన్యం చేశారు.

## సంక్షేమం,అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం

### చందానగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : సంక్షేమం,అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రభుత్వం బిఆర్ఏస్ ప్రభుత్వం అని..బిఆర్ఏస్ పార్టీకి ప్రజలు తమ అమ్యులమైన ఓటు వేసి గెలిపించాలని చందానగర్ డివిజన్ బిఆర్ఏస్ పార్టీ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఓటర్లను కోరారు.శనివారం చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్,చందానగర్,తార నగర్ కాలనిలలో బిఆర్ఏస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అనుబంధ సంఘాలతో కలిసి కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా కాలనీ వాసులకు బిఆర్ఏస్ పార్టీ మెనిఫేస్టో గురించి వివరిస్తూ బిఆర్ఏస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం దళిత బంధు పథకం,బిసి బంధు పథకం,ఆసర పింఛన్లు,దివ్యాంగుల పింఛన్లు కేసిఆర్ కిట్లు ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు..అంతేకాకుండా నగరంలో కాలనిలలో పుర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పనకు పార్కులు,సిసి రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ వంటి పనులకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు..ప్రజా ఆరోగ్యం దృష్ట్యా ప్రతి డివిజన్ లో బస్తి దవాఖానా ఎర్పాటు చేయడం జరిగింద న్నారు ..ఈకార్యక్రమంలో రఘుపతి రెడ్డి,రవీందర్ రావు,లక్ష్మినారాయణ గౌడ్,జనార్ధన్ రెడ్డి,గురుచరణ్ దూబె,పులిపాటి నాగరాజు,ఓర్సు వెంకటేశ్వర్లు,పబ్బ మల్లేష్ ,ప్రవీణ్,వెంకట్ రావు,అక్బర్ ఖాన్, యూసుఫ్,ఎల్లమయ్య,పారునంది శ్రీకాంత్, నరేందర్ భల్లా ,అంజద్,రాజశేఖర్ రెడ్డి,అవినాష్ రెడ్డి,రాహుల్,ఉదయ్,యశ్వంత్,వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



## బాబా ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

### స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసాయిబాబా ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని స్పూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి బాలాజీనగర్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న వార్షికోత్సవ కార్యక్రమం సందర్భంగా జరుగుతున్న ప్రత్యేక పూజా కార్యక్రమంలో సంజయ్ కుమార్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



విద్యానగర్ ది మదర్ స్కూల్ అకాడమిక్ ఎగ్జిబిషన్ నిర్వహించింఇ ముఖ్యఅతిథిగా డిప్యూటి డీఈఓ ఎం.చిరంజీవి(ముషీరాబాద్ మండలం)హాజరయ్యారు. సువత్సల రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.వీరు బాలలను అభినందించారు.వారి ప్రతిభకు జేజేలుపలికారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**



ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ పాదయాత్రలో జనసమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య ఆధ్వర్యంలో జనసమితి నేతలు పాల్గొని సంఘీభావం తెలిపారు.అంజన్‌కుమార్ యాదవ్ ను గెలిపించాలని జనసమితి నేతలు ప్రజలను కోరారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీకి శేరిలింగంపల్లి పాస్టర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు



మియాపూర్,మేజర్ న్యూస్ : క్రిస్టియన్స్ అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. శనివారం మియాపూర్ లో సమావేశం అయిన శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాస్టర్స్ గాంధీతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాంధీ ముఖ్య అర్థిదిగా పాల్గొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీకి ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సుమారు 500 మంది పాస్టర్స్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. క్రిస్టియన్స్ అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ఎక్కడ సమస్య ఉన్నా తమకు మద్దతుగా నిలుస్తున్నారని, అందుకే గాంధీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు పాస్టర్లు వెల్లడించారు.

# దేవిరెడ్డి గెలుపు కోసం శ్రీ మల్లికార్జున భక్త సమాజం ప్రచారం

**- కారు గుర్తుకు ఓటేద్దాం - అభివృద్ధికి పట్టం కడుదాం - శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన మలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కారు గుర్తు కు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ కోరారు. ఎల్బీనగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తు శ్రీ మల్లికార్జున భక్త సమాజం సభ్యులు శనివారం ఎన్జీఓస్‌కాలనీలోని స్వామి వివేకానంద పార్కులో వాకర్స్‌ను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని కాలనీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు దేశంలో ఎక్కడా లేవి విదంగా ఎల్బీనగర్ ప్రాంతంలోనే అత్యధిక సంఖ్యలో పార్కులను ఏర్పాటు చేసి ప్రజల సంక్షేమంతో పాటు ఆయురారోగ్యాల సంరక్షణకు ముందుంటున్న దేవిరెడ్డిని గెలిపించుకోవడం ద్వారానే ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధికి కృషి చేసిన వారమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో నిఖిల్, అంజి, గిరి, సురేష్ తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ విద్యకు రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ : ఏకేఎస్ యూనివర్సిటీ తెలంగాణ ఇంచార్జ్ సాంబశివ యాదవ్




సోమాజిగూడా/మేజర్ న్యూస్: తక్కువ ఫీజుతో, డొనేషన్ లేకుండా వ్యవసాయ కోర్సులను ఎ కె ఎస్ యూనివర్సిటీ అందిస్తుందని యూనివర్సిటీ తెలంగాణ ఇంచార్జి సాంబశివ యాదవ్ అన్నారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి, వ్యవసాయ విద్యకు రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ చూస్తున్నామని,ఎన్నో విద్యాలయాలు , కళాశాలలు అగ్రికల్చర్ బీ.ఎస్సీ కోర్స్ ని నిర్వహిస్తున్నాయని,వీటిలో ఐ సి ఎ ఆర్ గుర్తింపు ఉన్న విశ్వవిద్యాలయంలో చాలా తక్కువ సీట్లు ఉండగా ఎక్కువ ఫీజులు ఉన్నాయన్నారు.ఆ గుర్తింపు ఉండి కూడా ఎ కె ఎస్ యూనివర్సిటీ లో డొనేషన్ లేకుండా అత్యంత తక్కువ ఫీజుతో కోర్సులను అందిస్తున్నామని తెలిపారు.మన రెండు తెలుగు రాష్ట్రాల్లో, దక్షిణ భారత దేశంలో కొన్ని గవర్నమెంట్ జి ఒ ల ప్రకారం ఏ. ఓ , ఎఫ్. ఓ లాంటి తదితర పోస్ట్ ల కొరకు ఈ గుర్తింపు తప్పనిసరని ఆయన తెలిపారు. ఈ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు 20 లాబొరేటరీస్, 100 ఎకరాల వ్యవసాయ భూమి, ఎంతో మంది పి హెచ్ డి ప్రొఫెసర్లను , ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్గిన తరగతి గదులు తప్పనిసరన్నారు.ఎంపీసీ, బై పీ సీ, అగ్రి డిప్లొమా చేసిన విద్యార్థులు ఈ కోర్సుకు అర్హులని,దేశంలోనే అతి తక్కువ ఫీజు తో కేవలం 48000 సెమిస్టర్ ఫీజు కే వ్యవసాయ విద్యను అందిస్తున్న, 100 శాతం లోన్ సదుపాయం కల్పిస్తున్న యూనివర్సిటీ ఏ కే ఎస్ యూనివర్సిటీ మాత్రమే అని తెలిపారు. ఈ యూనివర్సిటీ విద్యార్థులకు ఏడాదికి 20 లక్షల జీతంతో కూడిన ప్యాకేజీ తో పాటు భారత దేశం లోనే బెస్ట్ ప్రైవేట్ యూనివర్సిటీ ఔట్ లుక్ సర్వే 2023 అవార్డ్, సోల్ అఫ్ ఇండియా అవార్డ్ ఇన్ హౌజ్ ఆఫ్ లార్డ్స బ్రిటిష్ పార్లమెంట్ లో ఈ అరుదైన గౌరవం లభించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఉషారాణి, గణేష్ రెడ్డి, మురళీ కృాఎష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్పు కోసం ఎల్‌జెడికి మద్దతివ్వండి : రత్నం బూరగ



సోమాజిగూడా/మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం లో మార్పు కోసం మూడో కూటమిగా 86 స్థానాల్లో పోటీ చేస్తున్న తాము 61 స్థానాల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేస్తున్న లోక్ తాంత్రిక్ జనతాదళ్ ను గెలిపించాలని,తురా ఊదుతున్న మనిషి గుర్తుకు ఓటయాలని ఆ పార్టీ తెలంగాణ శాఖ అధ్యక్షుడు రత్నం బూరగ కోరారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన వ్యవస్థ కోసం, మార్పు కోసం, ఓటర్లను తిరిగి యజమానులుగా చేయటం కోసం,సమానత్వం కోసం, విద్య, ఉద్యోగాలు, వైద్య, ప్రభుత్వ సేవలు పరిపూర్ణంగా ప్రజలందరికి అందటం కోసం ప్రజలు లోక్ తాంత్రిక్ జనతాదళ్ ను గెలిపించాలని ఆయన కోరారు. దేశంలో మూడవ కూటమిగా తెలంగాణ నుండే ఆరంభం కానున్నదని,ముఖ్యమంత్రి ఒక ఎం ఎల్ ఏ , ప్రధానమంత్రి ఒక ఎం పి అన్న విషయం మరువొద్దని అందరికి సమానంగా అధికారం ఉండే ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేస్తున్న ఎల్ జె డి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కూకట్ పల్లి నుండి పోటీ చేస్తున్న భక్తవత్సలం, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్‌ను మెజారిటీతో గెలిపించండి





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్ నుంచి ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్‌జిల్లా సెక్రటరీ పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ – జనసేన మిత్రపక్షాల ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని పద్మావతి నగర్, సెంట్రల్ అల్లాపూర్ పలు ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, డివిజన్ బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్, సుదర్శన్ ముదిరాజ్, బొంత హరికృష్ణ, అంకిత్, శ్రవణ్ కుమార్, మహదేవ్, మోహన్ గౌడ్, వెంకటరామిరెడ్డి, కృష్ణశర్మ, కృష్ణరాజు, వెంకట్ రెడ్డి, రాజేందర్, మరియు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రసవం..అవగాహన అవసరం

**నెలలు నిండకుండానే శిశువు ప్రసవాలపై అవగాహన కల్పించేందుకు వాకథాన్**



హైదరాబాద్, మేజర్ న్యూస్: నెలలు నిండకుండానే పుట్టే శిశువుల జననాల పై అవగాహన కల్పించేందుకు, యోధ డయాగ్నోస్టిక్స్ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్‌ఆర్ ) లో భాగంగా వాకథాన్ నిర్వహించింది. ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే వరల్డ్ ప్రీమెచ్యూరిటీ దినోత్సవం (వరల్డ్ ప్రీమెట్యూరిటీ డే) లో భాగంగా కేబీఆర్ పార్క్ వద్ద ఈ వాకథాన్ ను కొండాపూర్ కిమ్స్ కడిల్స్ వైద్యురాలు శిల్పిరెడ్డి, పీడియాట్రిక్స్ డాక్టర్ రవిశంకర్ లు ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ ప్రధాన గేట్ నుంచి బంజారాహిల్స్ నుండి వివిధ ప్రాంతాల మీదుగా సాగి అమీర్పేటలో ముగిసింది. కార్యక్రమంలో భాగంగా ముందస్తు జననాల గురించి అవగాహన పెంచడానికి వాక్ థాన్ ను నిర్వహించామని, ఇందులో ప్రీమెచ్యూరిటీ–సంబంధిత మరణాలు, సవాళ్లు మరియు వాటిని నిరోధించడానికి గల మార్గాలు పై అవగాహన ఎంతో అవసరమని యోధ పౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సుధాకర్ కంచర్ల, గ్రూఫ్ డైరెక్టర్ రాధ ప్రశాంత్ అన్నారు.

## కులాలు, మతాలపేరుతో రాజకీయం చేసే వారిని చిత్తుగా ఓడించాలి

**ఓరుగంటి వెంకటేష్ గౌడ్**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో శనివారం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఓరుగంటి వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల కోసం పాటుపడే నాయకుడైన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ని పెద్ద మెజార్టీతో గెలిపించాలని కోరారు .డివిజన్ పరిధిలోని ఆస్తి పన్ను తగ్గింపుకు కృాఎషిచేసి మధ్యతరగతి ప్రజలకు న్యాయం చేశారని అన్నారు ఎస్ ఎన్ డి పి పథకం ద్వారా వరద సమస్యను తీర్చారని డివిజన్ పరిధిలో అనేక కాలనీలలో పార్కులు కమ్యూనిటీ హాలుసు నిర్మించి ప్రజలకు సేవ చేశారని అన్నారు . కులాలు, మతాలు పేరుతో వచ్చే నాయకులను చిత్తుచిత్తుగా ఓడించాలని అభివృాఎద్ధికి చిరునామాగా నిలిచిన దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ని పెద్ద మెజార్టీతో గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అందోజు సత్యం చారి, శ్రీనివాస్ నాయక్, పల్లం శ్రీనివాసులు, కే నాగేశ్వరావు , శ్రీరాములు గౌడ్ ,శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి ,లాలు నాయక్ ,సెల్వా చారి ,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల మద్దతుతో బిఆర్ఎస్ గెలుపు

**ఎమ్మెల్యే కేపీ వివేకానంద**



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ను అభివృాఎద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్దేనని, మరోమారు హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ను గెలిపించాలని, అన్ని వర్గాల ప్రజల మద్దతుతోనే బిఆర్ఎస్ గెలువు సాధ్యమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రజలను విజ్ఞపి చేశారు. శనివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జరిగిన చేరికల కార్యక్రమంలో 126 జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ రషీద్ ఆధ్వర్యంలో రింగ్ బస్తీకి చెందిన పలువురు యువకులు, మహిళలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడు తూ గత తొమ్మిదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృాఎద్ధిని సీఎం కేసీఆర్ ఆశీస్సు లు, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో ఎంతో అభివృాఎద్ధి చేశామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా మరింత అభివృాఎద్ధి చేపడుతామన్నారు. పార్టీలో నూతనంగా చేరిన వారు మనం చేసిన అభివృాఎద్ధి, మానిఫెస్టో ద్వారా చేపట్టబోయే ప్రగతిని ప్రజలకు వివరించి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీ వచ్చే విధంగా పని చేయాలన్నారు. అనంతరం శోభారాణి, జితేందర్ పటేల్, స్న్మ దేవి, అంజలి సింగ్, రాజమణి, జయశ్రీ, చిరంజీవి, క్రిష్ణ, లక్ష్మణ్, హిమచరణ్, పూజామా, సాగర్ పటేల్ లు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను తీర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ

## బీఆర్ఎస్‌కు మరోసారి అవకాశం ఇస్తే మహిళలు పుస్తెలు అమ్ముకోవలసిందే : బండి రమేష్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్, తులసి నగర్, లక్ష్మినగర్ పలు కాలనీలలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్‌తో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు గోట్టు ముక్కల వెంకటేశ్వరావు తుము వేణు, విఠల్ రెడ్డి పలువురు నాయకులు ప్రచారం చేశారు. వివిధ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ కుటుంబాలు నియంతా పాలనా విధానం ఇంకా ఎన్నాళ్లు భరించాలి ఇక మేము భరించలేము మేము సైతం అంటూ కాంగ్రెస్ బాటలో ఉంటామని ప్రజలు తెలిపారు. ప్రజల సమస్యలు తీర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీనే అని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ అడుగులో అడుగువేసి విజయం మనదే అని సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలతో పాటు ఇతర అంశాలు మేనిఫెస్టో చాలా అద్భుతంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహ, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ యూత్ ప్రెసిడెంట్ పల్లవు వేణు కనకయ్య, సుంకన్న, రమేష్, శ్రీనివాస్, భాస్కర్, నవీన్ మహిళా కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

**అల్లాపూర్ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు :** అల్లాపూర్ డివిజన్ నుండి అబ్దుల్ ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవ ర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి అభ్యర్థి బండి రమేష్ సమక్షంలో మైనారిటీ యువకులు చేరారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియా గాంధీ చెప్పిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని వివిధ కాలనీలలో పాదయాత్ర చేస్తున్న సందర్భంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, కూకట్‌పల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని తెలిపారు. సోనియాగాంధీ చెప్పిన ఆరు గ్యారంటీలకు యువత ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈనెల 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రజలు చెయ్యి గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అబ్దుల్ తోపాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు సిద్ధిక్, ముక్తార్, మోహిన్, అన్వర్, అజీమ్, ఖలీల్, ఆసిఫ్, ఇస్మాయిల్, ఇర్ఫాన్, ఖాదర్, మార్టిన్ ఇమ్రాన్, అహమ్మద్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## మహాపడిపూజ మహోత్సవానికి హన్మంత్ రెడ్డికి ఆహ్వానం





నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డిని శనివారం శ్రీ తత్వమసి సేవా సమాజం వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మండలంలో డిసెంబర్ 2వ తేదీన జరగబోయే మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా హన్మంత్ రెడ్డిని ఆహ్వానించారు.

**విజయం తథ్యం :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట గోవిందరాజస్వామి దేవస్థానం అర్చకులు నరహరి స్వామి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు నరహరి స్వామి హన్మంత్ రెడ్డిని తులసిమాలతో సత్కరించి, ఎన్నికల్లో విజయం తద్యమని ఆశీర్వదించారు.

## రాష్ట్రం అంతటా కాంగ్రెస్ పార్టీవైపు రాష్ట్ర ప్రజలు మొగ్గు చూపుతున్నారు -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం. సునీతారావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్రం అంతటా కాగ్రెస్ పార్టీవైపు రాష్ట్ర ప్రజలు మొగ్గు చూపుతున్నట్లు,రోజు రోజుకు బి.ఆర్.ఎస్. పార్టీ గ్రాఫ్ పడిపోతుందని ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజలకు ఎంతో ఆకర్షితులవుతున్నారని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన హస్తం గురుకే తమ విలువైన ఓటును వేసి తనను గెలిపించాలని గోషామహల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం. సునీతారావు స్థానిక ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు,కార్యకర్తలు,కాంగ్రెస్‌పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోపై నిప్పులు చెరిగిన రావుల శ్రీధర్ రెడ్డి



కాప్రా, మేజర్‌న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి రావుల శ్రీధర్ రెడ్డి సైనిక్ పురిలోని బండారి లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయంలో మీర్పేట్ హెచ్.బీ.కాలనీ, మల్లాపూర్ కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డిల, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావనిమణిపాల్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిన్న విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడేది కాదన్నారు. యూత్ డిక్లరేషన్, మైనారిటీ డిక్లరేషన్ అన్నారు వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో కొండమీద కోతిని ఇస్తాను అన్నట్టు ఉందన్నారు. ఆరు హామీలు అని ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి అమెరికాలో మూడు గంటలు కరెంట్ చాలంటాడు, మళ్లీ ఇక్కడికి వచ్చి 5 గంటలు చాలు అంటాడు, ఇదంతా ప్రజలను, ఓటర్లను మభ్యపెట్టి ఓట్ల కోసం ఎగబడుతున్నారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలోరాష్ట్రంలో చతుర్విప్లవం నడుస్తోందన్నారు. కాళేశ్వరంతో పాటు పలు ప్రాజెక్టులపై కేసులు వేశారన్నారు. జూటా మాటలు చెప్పే పార్టీలను ప్రజలు నమ్మొద్దని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పారిశ్రామిక వాడలకు పవర్ హాలిడేలు ఇచ్చారన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక 24 గంటలు విద్యుత్ ఇస్తుండటంతో పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు అందరూ బాగుపడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంగ్లీష్ మీడియంపై మాట్లాడుతున్నారని గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులకోసం ఇంగ్లీష్ మీడియం క్లాసులు పెట్టాలని ఎద్దేవా చేశారు. పేద ప్రజలకోసం బీఆర్ఎస్ పార్టీ 15 లక్షల ఆరోగ్యశ్రీ పథకం అందిస్తుందన్నారు. హిందూ దేవాలయాల గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. హిందూ దేవాలయాలకు, పండగలకు ప్రభుత్వం నుండి కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. గంగా, జమున, తహజీబ్ తెలంగాణలో అమలులో ఉందన్నారు. వైద్యరంగంలో కేసీఆర్ ఓ కమిట్మెంట్ తో పనిచేస్తున్నారని, బస్తీదవాఖానలు పెట్టి అన్నిరకాల ఆరోగ్య సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు.మెట్రో గురించి మాట్లాడుతున్నారని దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో మెట్రో విస్తరించిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, మెట్రో, విద్య, వైద్యం, విద్యుత్ ఇలా అన్ని రంగాల్లో అభివృాఎద్ధి చెందిందని, కాంగ్రెస్ చేయడానికి ఇంకా ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగ మేనిఫెస్టోలు తెచ్చి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను కాపీ కొడుతున్నాయని హేళన చేశారు. కేసీఆర్ భీమా ప్రతీ ఇంటికి ధీమా అని కొనియాడారు. వాస్తవాలు గమనించి రాష్ట్రాన్ని ఎవరు అభివృాఎద్ధి చేశారో, ఎవరు ప్రజలకోసం పనిచేశారో వారికే ప్రజలు పట్టం కట్టాలని కోరారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని రావుల శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తంచేశారు.

## హైదరాబాద్‌లో ఘనంగా లాంచ్ అయిన కరేబియన్ థీమ్ పబ్ రాస్తా



సోమాజిగూడా/మేజర్ న్యూస్: ఏస్ రెస్టారెంట్లు, జాయ్ సింగ్ మరియు రాహుల్ కుందన్ ఎనిమిదో అవుట్లెట్ను తీసుకువచ్చారు, ఇది 4వది. వారి అత్యంత విజయవంతమైన బ్రాండ్ రాస్తా యొక్క ఫ్రాంచైజ్ హైదరాబాదులో రావెల జ్ఞాని, పవన్ కుమార్, యశ్వంత్ల యాజమాన్యంలో అంగరంగ వైభవంగా మొదలైంది. ఈ ముగ్గురు కలిసి, రాస్తాఫారీ సంస్కృాఎతిపై వారి అపారమైన ప్రేమతో, ఇద్దరు వ్యవస్థాపకులు డెహ్రాడూన్, నాగ్పూర్, భుభ్నేశ్వర్లో అవుట్లెట్లను ప్రారంభించడం ద్వారా బ్రాండ్ను ఒక అడుగు ముందుకు వేసింది. ఈ సంవత్సరం హైదరాబాద్ లో మొదలైంది. రాస్తా ప్రపంచవ్యాప్తంగా ఒక మిలియన్కు పైగా అంకితమైన కస్టమర్లను కలిగి ఉన్న రాస్తాఫారియన్ సంస్కృాఎతి. ఈ కరేబియన్ నేపథ్య లాంజ్, 'రస్తాఫారి' సంస్కృాఎతి నుండి ప్రేరణ పొందింది, ఇంత గొప్ప పబ్ ఇప్పుడు సత్వ నాలెడ్జ్ సిటీలో తలుపులు తెరుస్తుంది.ఈ సందర్భంగా రాస్తా ఫౌండర్ జాయ్ సింగ్ మాట్లాడుతూ, రాస్తా అనేది ఒక కరేబియన్ లాంజ్, ఇది మరింత ఎనర్జిటిక్ వైబ్ తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## జార్ఖండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బాబూలాల్ మరాండిని సత్కరించిన ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జార్ఖండ్ వికాస్ మోర్చా వ్యవస్థాపకులు,జార్ఖండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బాబూలాల్ మరాండి శనివారం ట్రూప్‌బజార్‌లోని బి.జె.పి. సీనియర్ నేత జితేందర్ తివారి నివాసానికి విచ్చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు ప్రత్యేకంగా ఆయనను కల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జజరంగ్ సేనా యూత్ ప్రధాన కార్యదర్శి నరేష్‌కూడ మాజీ ముఖ్యమంత్రినికల్సి సత్కరించారు.



# అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

- జీహెచ్ఎంసీ ఫలితాల అనంతరం భయం గుప్పిట్లో సుధీర్‌రెడ్డి
- సుధీర్‌రెడ్డి చేసిన మోసం ప్రతీ ఒక్కరి మదిలో ఉంది
- గతంలో సుధీర్‌రెడ్డికి ఓటు వేసిన వారెవ్వరూ ఈసారి వెయ్యరు
- ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి



దిల్‌సుఖ్‌నగర్, మేజర్‌న్యూస్ : తమను గెలిపించిన ప్రజల సంక్షేమం, అభివృాఎద్ధి కోసం బీజేపీ కార్పొరేటర్లు ప్రయత్నిస్తుంటే, ఎమ్మెల్యే సుధీర్రెడ్డి మాత్రం శిఖండిలా అడ్డుపడుతున్నాడని ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన మన్సూరాబాద్ డివిజన్లోని లెక్చరర్స్ కాలనీ, వినాయక నగర్ కాలనీ, బొమ్మలగుడి, ఎల్లారెడ్డి కాలనీ, వెంకటేశ్వర కాలనీ, టి నగర్ కాలనీ, కేవీయన్ రెడ్డి నగర్ కాలనీ, ఎల్లారెడ్డి కాలనీ, రాజరాజేశ్వరి కాలనీ, పవనగిరి కాలనీలలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ..తాను అయినా, కార్పొరేటర్లయినా ప్రజలు ఓట్లు వేస్తే గెలిచిన వారమేనని నీతులు చెప్పే సుధీర్రెడ్డి, ప్రజాతీర్పుతో ఎన్నికైన బీజేపీ కార్పొరేటర్లకు అడుగడుగునా ఎందుకు అడ్డు తగులుతున్నాడని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు ఏ పార్టీ వారయినా ప్రజా సంక్షేమం కోసం పని చేయాల్సిన ఎమ్మెల్యే సుధీర్రెడ్డి, కార్పొరేటర్లుగా ప్రజల తిరస్కారానికి గురైన వారిని వెంట వేసుకుని తిరుగుతూ అరాచకాలకు ఆజ్యం పోస్తున్నాడన్నారు. గెలిచిన తర్వాత తన స్వార్థం కోసం ప్రజాతీర్పును అపహాస్యం చేస్తూ అధికార పార్టీకి అమ్ముడు పోయిన సుధీర్రెడ్డి, ప్రజాతీర్పుకు కట్టుబడి ప్రజల సంక్షేమం, అభివృాఎద్ధి కోసం పోరాడుతున్న బీజేపీ కార్పొరేటర్ల కాళ్లకు కట్టె అడ్డం పెట్టిన చందంగా వ్యవహరిస్తున్నాడన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో బీజేపీ కార్పొరేటర్లకు సముచిత స్థానం ఇవ్వకుండా అవమానపరుస్తున్నాడన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో నియోజకవర్గంలోని 11కు 11 స్థానాల్లో బీజేపీ విజయం సాధించినప్పటి నుంచి ఎమ్మెల్యే సుధీర్రెడ్డికి భయం పట్టుకుందన్నారు. నియోజకవర్గంలో బీజేపీ బలపడుతోందని భావించి తన కుటిల వ్యూహాలను అమలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. బీజేపీ కార్పొరేటర్లు అభివృాఎద్ధిలో భాగస్వాములైతే వారికి ఎక్కడ మంచి పేరు వస్తుందననే దుర్బుద్ధితో అన్నీ తానే చేయిస్తున్నట్లు పెయిడ్ ప్రచారం చేసుకుంటున్నాడన్నారు. కార్పొరేటర్లను గెలిపించుకోలేని ఎమ్మెల్యే అని సొంత పార్టీ నాయకులే విమర్శించిన విషయాన్ని సుధీర్రెడ్డి గుర్తు చేసుకోవాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేసి ప్రజల మన్ననలు పొందాలి తప్ప ఇలా దిగజారుడు రాజకీయాలు చేయవద్దన్నారు. కేవలం తన అనుచరులకే ప్రభుత్వ పథకాలు, తాను సంపాదించిన అక్రమ సొమ్ముతో కొంత మందికి తాయిలాలు అందించి, అలాంటి వారిని ఒక ప్రైవేట్ సైన్యంలా ఏర్పాటు చేసుకుని అరాచకానికి పాల్పడదామనుకుంటే నియోజకవర్గ ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. ప్రభుత్వ పథకాలు, ఇతర తాయిలాలను కేవలం తన భజనపరులకే తప్ప పార్టీలోని నిజమైన అర్హులకు అందించలేదని సొంత పార్టీ కార్యకర్తలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారంటే సుధీర్రెడ్డి పనితీరు ఏ విధంగా ఉందో నియోజకవర్గ ప్రజలు గమనించాలన్నారు. సుధీర్రెడ్డికి గత ఎన్నికల్లో ఓటు వేసి ఏ ఒక్కరు కూడా ఈసారి ఓటు వేయరన్నారు. ఈసారి తనకు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ ఓట్లు పడతాయని, వాటితో తాను గెలుస్తాననే ఊహల్లో ఎమ్మెల్యే విహరిస్తున్నాడన్నారు. మోసం చేసిన వ్యక్తిని మళ్లీ నమ్మడానికి ఎల్బీనగర్ ప్రజలు సిద్ధంగా లేరని, ఈసారి ఆయనకు జీహెచ్ఎంసీ ఎన్నికల మాదిరిగానే కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. 2018 ఎన్నికల్లో తనకు కేటాయించిన ఎల్బీనగర్ సీటును లాబీయింగ్ చేసి కొనుక్కుని తనను వేరే నియోజకవర్గానికి పంపించినట్లు బహిరంగంగా చెప్పిన సుధీర్రెడ్డి, గెలిచిన తర్వాత అధికార పార్టీకి ఎందుకు అమ్ముడుపోయాడో నియోజకవర్గ ప్రజలకు తెలుసునన్నారు. భూకబ్జాలు, అవినీతి అక్రమాలతో కూడబెట్టిన సొమ్ముతో మద్యం, డబ్బులు వెదజల్లి గెలవాలని సుధీర్రెడ్డి చూస్తున్నాడన్నారు. కానీ, విజ్ఞులైన ఎల్బీనగర్ ప్రజలు సుధీర్రెడ్డి ఎన్ని డబ్బులు ఇచ్చినా తీసుకుని, ఓటు అనే ఆయుధంతో ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి, బీజేపీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

**★సుధీర్రెడ్డి కుటిల ఎత్తులు చిత్తవుతాయి : కొప్పుల నర్సింహ్మారెడ్డి★** ప్రజలు తనను విశ్వసించడం లేదనే విషయం అర్థమైన ఎమ్మెల్యే సుధీర్రెడ్డి గెలువు కోసం నక్క జిత్తులు పన్నుతున్నాడని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి అన్నారు. కానీ, సుధీర్రెడ్డి కుటిల ఎత్తులను ఎల్బీనగర్ ప్రజలు చిత్తు చేస్తారన్నారు. కేవలం తన స్వార్థం కోసం సుధీర్రెడ్డి చేసిన మోసం ప్రతి ఒక్కరి గుండెలో ఉందని, ఆ బాధ నవంబర్ 30న ఓటు రూపంలో బయటపడుతుందన్నారు. గెలిచిన తర్వాత పదవుల కోసం అమ్ముడుపోయే వ్యక్తి సుధీర్రెడ్డి అని, కానీ సామ రంగారెడ్డి మాత్రం 16 సంవత్సరాలుగా ఎలాంటి పదవి లేకపోయినా ప్రజాసేవలో ఉంటున్నాడన్నారు. అలాంటి వ్యక్తికి ఓటు వేసి గెలిపించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల మాదిరిగానే ఇప్పుడు ఎల్బీనగర్ గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్ళెం రవీందర్ రెడ్డి, డివిజన్ బీజేపీ అధ్యక్షులు నాంపల్లి రామేశ్వర్, కొండల్ రెడ్డి, కోటయ్య, రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# అజారుద్దీన్‌ను గెలుపించుకుందాం... మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం

**- నవీన్‌యాదవ్, సీఎన్. రెడ్డి, భవానిశంకర్ ప్రజలకు విజ్ఞప్తి**



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. యేండ్ల నుండి పడుతున్న ఒత్తిడి, ఇబ్బందులు తొలగిపోయి మంచి భవిష్యత్తుకు బాటలు పడాలంటే డబ్బుపై ఆశ లేని అజారుద్దీన్ లాంటి నాయకున్ని గెలిపించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉన్నదని జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నవీన్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భవానిశంకర్ రహ్మత్‌నగర్ డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా డివిజన్ పరిధిలోని ఇందిరానగర్, టి.అంజయ్యనగర్, ఎస్‌బాబనగర్, హనుమాన్‌స్టోన్ కట్టర్ తదితర బస్తీలలో శనివారం ఉదయం సీఎన్.రెడ్డి, భవాని శంకర్ పాదయాత్ర చేసి హస్తం గుర్తుకు తమ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సాయంత్రం హెచ్‌ఎఫ్‌నగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నవీన్ యాదవ్,సీఎన్‌రెడ్డి, భవానిశంకర్ బస్తీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల కార్డులను అందజేస్తు బీఆర్‌ఎస్ ప్రభుత్వం తమ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే పథకాల ఫలాలు చేరవేసి చేతులు దులుపుకుంటుంది, పేద, ధనిక అను తేడా లేకుండా అందరూ సఖసంతోషాలతో ఉండాలన్నదే కాంగ్రెస్ పార్టీ సంల్పపం ప్రజా నాయకుడు పీజేఆర్ ఏర్పాటు చేసిన బస్తీలలో ప్రజలు నేటికి ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. అర్హులైన ప్రతీ ఇంటికి ఆరు గ్యారెంటీల పథకం అందుతుందని భరోస ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతో తమ సమస్యలన్ని పరిష్కారామవుతాయని పేర్కొంటు హస్తం గుర్తుపై ఓటు వేసి అజారుద్దీన్ గెలుపుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీల అధ్యక్ష్యులు ఆండలమ్మ, వేములయాదయ్య, జ్ఞానేశ్వర్, ఎత్తరిఅంతయ్య, జాఫర్‌హుస్సేన్, అహ్మద్, షరీఫ్, మన్సూర్, నేతలు గ్యారనాగరాజు, ఇక్బాల్, ముబిన్, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ కి 6 గ్యారంటీలతో విశేష ప్రజాదరణ : భవాని శంకర్



హైదరాబాద్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్ తరువున హైదరాబాద్ నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రహమ్మాత్ నగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ భవాని శంకర్, కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి శనివారం ఎస్ పిఆర్ హిల్స్ లోని బస్తిలలో ప్రచారం నిర్వహించారు. నాయకులకు మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. టి అంజయ్య నగర్, మహాత్మ నగర్, ఇందిరా నగర్ ఫేస్ 1, ఫేస్ -2, హబీబ్ ఫాతిమా నగర్ -2 బస్తి నాయకులు అండాలు, శివ, జె పి జ్ఞానేశ్వర్,వి. యాదయ్య, ఎంతరి అనంతయ్య, జాఫర్ హుస్సేన్, డివిజన్ నాయకులు నాగరాజు, అరుణ్ గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. పలు వీధుల్లో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలతో నృాఎత్యం చేస్తూ 6 గ్యారంటీలను వివరిస్తూ ప్రచారంలో పాల్గొన్నారు . బస్తీల్లో నిర్వహించిన ప్రచారానికి స్థానికుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదింట్లో జరుగుతున్న వివాహానికి రెడ్డిశెట్టి తరపున పుస్తెమట్టెలు, నూతన వస్త్రాలు

## పేదల కళ్లలో సంతోషమే తమ లక్ష్యం : డిప్యూటి మేయర్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని 28వ డివిజన్ వికలాంగుల కాలనిలో నివసిస్తున్న నిరుపేదైన చంద్రమ్మ కుమార్తె స్రవంతి వివాహనికి బీఆర్‌ఎస్ నాయకులురాలు, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి నాగరాణి శ్రీనివాస్ దంపతులు పుస్తెమట్టెలతో పాటు పెళ్లి వస్త్రాలు అందజేశారు. ఈసందర్భంగా డిప్యూటి మేయర్ మాట్లాడుతూ...నిరుపేదలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు. జవహర్‌నగర్‌లోని పేదింట్లో జరుగుతున్న వివాహానికి రెడ్డిశెట్టి తరుపున పుస్తెమట్టెలు, నూతన వస్త్రాలు అందిస్తామని తెలిపారు. పేదల కళ్లలో సంతోషం చూడడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు బుడిగే సవితగౌడ్, మౌనికరెడ్డి, మౌనిక యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్. పార్టీకి ఓటువేసి తనను ఎన్నికల్లో విజయం చేర్చండి- కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిపథంలోకి తీసుకువచ్చిన ఘనత కేవలం సి.ఎం. కె.సి.ఆర్.దేనని,వచ్చే ఏన్నికల్లో బి.ఆర్.ఎస్. పార్టీకే ఓటువేసి,సి.ఎం. కె.సి.ఆర్.ను సి.ఎం.గా హ్యాట్రిక్ రికార్డును సాధించేందుకు స్థానిక ప్రజలందరు బి.ఆర్.ఎస్. పార్టీకే ఓటువేసి గెలిపించాలని కార్వాన్ బి.ఆర్.ఎస్. పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ కోరారు. శనివారం ఆయన జియాగూడలోని పలు ప్రాంతాల్లో ఏన్నికల ప్రచారం నిర్వహించి, స్థానిక ప్రజలనుకల్సి అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం ఎంతో అభివృద్ధిపథంలోకి తీసుకెళ్ళుతున్నారని,బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హాయంలోనే రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలోకి తీసుకుపోతారని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలు బస్తీల్లో పాదయాత్ర చేసి,స్థానిక ఓటర్లనుకల్సి బి.ఆర్.ఎస్.పార్టీకి ఓటువేస్తే,ప్రజలకు కలిగే లాభాల గురించి ఓటర్లకు అవగాహన కలిగించారు. .

# టీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ

## కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : రాబోయే ఎన్నికలలో టీఆర్‌ఎస్ పార్టీకి ప్రత్యామ్నయం బీజేపీ ఉంటుందని కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. శనివారం సుభాష్ నగర్ డివిజన్, పాండు బస్తీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు భూసిరెడ్డి వాణి, ఏపూరి వినోద సుమారు 300 మందితో కలిసి కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో బిజెపిలో చేరారు. వారికి ఆయన బిజెపి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారిలో నిర్మల, సరితా, కౌసల్య, సంధ్య, శివ, దేవేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, మారుఫ్, ఉస్మాన్, యశ్వంత్ రెడ్డి, సాయి, దాదాపు 300 మంది కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన జంగిడి శ్రీనివాస్

## మేకల అయ్యప్ప, బండకింది ప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో చేరిక

జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః రెండోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే మేడ్చల్ నియోజకవర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతానని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ నాయకులు మేకల అయ్యప్ప, బండకింది ప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి జంగిడి శ్రీనివాస్ శనివారం మంత్రి చామకూర మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాభి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులకు ఆకర్షితుడనై ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి పదవికి రాజినామ చేసి బీఆర్ఎస్‌లో చేరానని జంగిడి శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కారు గుర్తుకు ఓటు వేయించి మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.



# అధికార పార్టీకి ఓటేస్తే మళ్లీ గోసపడతాం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మోసపూరిత మాటలు నమ్మి, అధికార పార్టీకి ఓటేస్తే మళ్లీ గోస పడతామని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం సుభాష్ నగర్ 130 డివిజన్, సూరారం బస్ స్టాప్ వద్ద బిజెపి ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ హాజరై ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సమావేశానికి సూరారం కాలనీ సాయిబాబా నగర్ తదితర బస్తీల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై, బిజెపికి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అబద్ధపు హామీలు, మాయమాటలతో 9 ఏండ్లు కుత్బుల్లాపూర్ ప్రజలను ఈ బీఆర్ఎస్ అభ్యర్థి మోసం చేసిండు అని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటేస్తే కుత్బుల్లాపూర్ ఆగం అవుతుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తొస్తారు. అధికారంలో ఉన్నా లేకున్నా, నేను ప్రజలకు అందుబాటులో ఉన్నానని అన్నారు. సూరారం కాలనీ సర్వేనెంబర్ 107లో నెలకొన్న రిజిస్ట్రేషన్ సమస్యను పరిష్కరించి, పేదలందరికీ ఇండ్ల పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. సూరారంని మంత్రి కేటీఆర్ దత్తత తీసుకుంటానని, దొంగ హామీలు ఇచ్చి, ఇప్పటికీ కన్నెత్తి చూడలేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల మాటలు నమ్మితే.. మళ్ళీ ఐదేండ్లు ఆగం అవుతామన్నారు. ఈ నెల 30 వ తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, తనను గెలిపించాలని అభ్యర్తించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# బీజేపీతోనే అన్ని వర్గాల అభివృద్ధి : ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృాఎద్ధి కొనసాగాలంటే బీజేపీకి అవకాశం ఇవ్వాలని శేరిలింగంపల్లి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ అన్నారు. శనివారం మియాపూర్ డివిజన్ 100 ఫీట్ రోడ్,మయూరి నగర్ పార్క్ వద్ద మార్నింగ్ వాకర్స్ ను కలుస్తూ కరపత్రాలను పంచుతూ, కన్వీనర్ రాఘువేంద్ర రావు, బీజేపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ తోనే అభివృాఎద్ధి సాధ్యమని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ హయాంలోనే చేసిన అభివృాఎద్దే తప్ప మరేం జరగలేదన్నారు.కమలం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

**కొండాపూర్ లో ప్రచారం....** కొండాపూర్ డివిజన్ , రాఘవేంద్రకాలనీ లోని వజ్ర శ్రీ నివాసం కమ్యూనిటీ అసోసియేషన్ వారు నిర్వహించిన ఆత్మీయ సమావేశంల పాల్గొన్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ అసోసియేషన్ వారు పలు సమస్యలు దృాఎష్టికి తీసుకురాగా గెలిచిన వెంటనే అన్ని సమస్యలని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు, ఈ నెల నవంబర్ 30 వ తారీకున జరిగే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీ గెలిపించాలని కోరారు.

# బీఆర్ఎస్‌ను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు : సి.కృష్ణా యాదవ్

అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః అంబర్‌పేటలో బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి సి.కృష్ణా యాదవ్ తెలిపారు. శనివారం అంబర్పేట డివిజన్ లోని బాబు నగర్ నుంచి కృష్ణాష్ణ యాదవ్ పాదయాత్ర ప్రారంభించారు. బాబు నగర్ నుంచి సబాబు నగర్, న్యూ పటేల్ నగర్, అన్నపూర్ణ నగర్, నరేంద్ర నగర్, అహ్మద్నగర్.లలో పాదయాత్రను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనకు ఆయా డివిజన్లలో మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతోటే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఎమ్మెల్యే కాలేరు కమిషన్లకు కక్కుర్తిపడటంతో అభివృద్ధి కుంటుబడిందన్నారు.ఈ పాదయాత్రలో పార్టీ శ్రేణులు సీనియర్ నాయకులు రామచంద్ర గుప్తా, అంగరెల్లి నాగబాబు, పెంటమరాజు ,యాదగిరి దయాకర్ యాదవ్ ,మహేష్ ముదిరాజ్ పాల్గొనడం జరిగింది..డివిజన్ ప్రెసిడెంట్ దానోజు నాగభూషణ చారి ..ఆనంద్ గౌడ్ ,యశ్వంత్, బిక్షపతి, నవీన్ రెడ్డి ,జై కుమార్ హారతి మైలవరం రాజు రామచందర్ శ్రీకాంత్ వెంకట్ స్వామి గౌడ్ భాస్కర్ గౌడ్ , ఈశ్వర్, నారాయణ తిరుపతి గుప్తా మాణిక్ ప్రభు రత్నప్రభ సరోజమ్మ ఆండాలు రేఖా లాస్య ఎస్ఎస్ రెడ్డి భాస్కరరావు,రాజు నేత ,అయోధ్య రాములు



,చంద్రమౌళి,..ఈ పాదయాత్రలో కృష్ణ యాదవ్‌కు బస్తీ బస్తీనా నిరాజనాలు పలుకుతూ ప్రజలు స్వాగతం పలకటం కల్పించింది.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

## మాధవరం కృష్ణారావు అధిక మెజారిటీతో గెలిపించాలి
## కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని కోట్ల రూపాయల నిధులతో అల్లాపూర్ డివిజన్‌ను బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు అభివృద్ధిచేసారని, మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి మాధవరం కృష్ణారావును గెలిపించాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ డివిజన్ పరిధిలోని వెంకట సాయి గ్రీన్ సిటీలో శనివారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. గతంలో వెంకట సాయి గ్రీన్ సిటీకి రావాలంటే సున్నం చెరువు నుండి లక్ష్మీ నగర్ వరకు దిగువగా ప్రవహిస్తున్న నాలా అడ్డుగా ఉండటం వల్ల ఎంతో ఇబ్బందికరంగా ఉండేదని ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకునివెళ్లి రాంప్ వేసి రోడ్డు వేయడంతో వెంకట సాయి గ్రీన్ సిటీలో నివసిస్తున్న ప్రజలందరికీ రాకపోకలు చాలా సులభంగా మారాయని కార్పొరేటర్ తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావును మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించుకుందామని ప్రతి ఒక్కరి గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరడం జరిగింది.

### కాప్రా డివిజన్‌లో కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న చేరికలు



కాప్రా, మేజర్‌న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా డివిజన్ లో కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ మొత్తం గంపగుత్తగా కాంగ్రెస్ లో చేరగా, తాజాగా బీజేపీకి చెందిన ఎల్లారెడ్డి గూడ లోని క్యాడర్ అంతా కాంగ్రెస్ గూటికి చేరింది. ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి వారందరికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా... మ గల్లీల అభివృాఎద్దికి మీ తోడుగా ఉంటానని ఎంపీఆర్ వారందరికీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జగదీశ్వర్ గౌడ్ ను ప్రజలు ఆశీర్వదించి గెలిపించండి
### శిరీష సత్తూరు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, నిత్యం ప్రజలతో ఉండే వ్యక్తి జగదీశ్వర్ గౌడ్ ను ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు శిరీష సత్తూర్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూరిని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా శిరీష సత్తూర్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో ఉచిత బస్సు ప్రయాణం, 500 /-గ్యాస్ సిలిండర్, ప్రతి నెల 2500/- మహిళలకు, ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు అధికాప్రాధాన్యత ఇస్తుందని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు .

# ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణలో అధికారులు ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి



## -జిల్లా ఉప ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃప్రిసైడింగ్ అధికారులు ఏన్నికల నిర్వహణలో ఏలాంటి సమస్యలు లేకండా చూడాలని హైదరాబాద్ జిల్లా ఉప ఏన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు. శనివారం మాసబ్ట్యాంక్లోని జవహర్లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలోని ఆడిటోరియంలో మలక్పేట్, యాకుత్పురా నియోజకవర్గాలకు సంబంధించిన పి.ఓ.,ఏ.పి.ఓ.లకోసం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏన్నికల నియామావళిని బాధ్యతగా ఏన్నికలు నిర్వహించాలని, ఏన్నికలు సక్రమంగ నిర్వహించడానికి మీరే తగిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. పి.ఓ.లు,ఏ.పి.ఓ.లు,డి.ఆర్.సి.లనుంచి ఏన్నికల సామాగ్రి అయిన ఓటింగ్ యంత్రాలు,స్టేషనరి,పోస్టల్ బ్యాలెట్స్ తీసుకున్న దగ్గరనుంచి మరుసటి రోజువరకు ఏన్నికలు పూర్తిఅయిన ఈ.వి.ఎం.లను డి.ఆర్.సి.లకు చేర్చేవరకు మీరే బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఏన్నికల ముందు రోజు పోలింగ్ కేంద్రంలో ఈ.వి.ఏం.ల ఏర్పాటుకు,పోలింగ్ అధికారులు కూర్చొడానికి ఇక్కడ చూపించిన విధంగా ముందుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ.వి.ఎం.లపై పూర్తి అవగాహన కలగి ఉండాలని,వాటిని ఏలా ఉపయోగించుకోవాలో తెలిసి ఉండాలని, ప్రతి చిన్న విషయాన్ని గమనించాలని,ఏ.ఎస్.డి. లిస్ట్లోని వారు ఏవరైనా ఓటు వేయడానికి వస్తే నిబంధనల ప్రకారం వారి గుర్తింపు కార్డును పరిశీలించి వారిని ఓటు వేయడానికి అనుమతించాలన్నారు.ప్రతి పది పోలింగ్ కేంద్రాలకు ఒక సెక్టార్ అధికారిని నియమించామని,ఏదైనా అనుమానంవస్తే వారిని సంప్రదించి నివృత్తి చేసుకోవాలని,మీకు బి.ఎల్.ఓ.లు,సెక్టార్ అధికారులు ఏన్నికల రోజు మీకు సహాయం చేస్తారన్నారు. ఏన్నికల నిర్వహణలో మీదే పూర్తి బాధ్యత అని, చెక్ లిస్ట్ ప్రకారం మీరు నడుచుకుంటే ఏలాంటి ఇబ్బందులు తలెత్తవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. ఈ సమావేశంలో ఏన్నికల సాధారణ పరిశీలకులు దీపాంకర్ సిన్హా మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులతో మంచి సమన్వయంతో ఒక టీంగా ఏర్పడి పనిచేయాలన్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే,ఇక్కడే నివృత్తి చేసుకోవాలని,ఈ.వి.ఎం.లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పి.ఓ.లు ఏలాంటి పరిస్థితుల్లోనైనా ఏదుర్కొడానికి సిద్దంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మలక్పేట్ రిటర్నింగ్ అధికారి ఉపేందర్రెడ్డి,యాకుత్పురా రిటర్నింగ్ అధికారి వెంకటాచారి,ఏఆర్.ఓ.లు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్తోనే అభివృద్ధి.. సంక్షేమం.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీతోనే అభివృాఎద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావు అన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి కేపిహెచ్బి డివిజన్ లోని వివిధ కాలనీలో అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ముందుగా 3వ ఫేస్ లో కావుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. అనంతరం 4వ పేస్, మెడో ల్యాండ్ వద్ద ప్రజలతో మమేకమవుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృాఎద్ధి కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా వివిధ ప్రాంతాల నుండి హైదరాబాద్ మహానగరానికి వచ్చి ఇక్కడ స్థిరపడి ఎంతో ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్న ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో శాంతిభద్రతల విషయంలో కానీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో కానీ గత ప్రభుత్వాలతో పోల్చుకోవాలని అన్నారు. 60 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ పాలించిన కాలంలో మంచినీరు, విద్యుత్ కొరత తో ప్రజలు అల్లాడిపోయేవారని తెలిపారు. కేవలం 10 ఏళ్లలో



ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్కడా కూడా ప్రజల్ని ఇబ్బంది పెట్టకుండా వారికి కావలసిన మౌలిక సదుపాయాలు అందించిన ఘనత కేవలం కేసీఆర్ కు దక్కుతుందని అన్నారు. అందుకని అభివృాఎద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ఎక్కడినుంచో వచ్చి ఇక్కడ మాయమాటలు చెప్పే వారిని గమనించి అభివృాఎద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు.. కార్పొరేటర్ శ్రీనివాసరావు

## బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :భారత రాష్ట్ర సమితి సంక్షేమ పథకాలను గడిచిన తొమ్మిదేళ్లలో జరిగిన అభివృాఎద్ధిని చూసి ప్రజల ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసరావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్లోని నందమూరి నగర్ లో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాసరావు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నందమూరి నగర్ లో ఉన్న యువత పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీలో చేరారు . ఈ సందర్భంగా శ్రీనివాసరావు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని నార్నే శ్రీనివాసరావు అన్నారు. ప్రచారంలో భాగంగా హైదర్ నగర్ డివిజన్లో ఈ గడప తడువు తట్టిన బిఆర్ఎస్ పార్టీకి భారీ మద్దతు ఆదరణ లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సలీం. ఖదీర్, అష్రఫ్, హబీబ్, వెంకట్రావు, కృాఎష్ణ ముదిరాజ్, యాసిన్, అసిఫ్ సాయి కిరణ్ , సాయి ప్రసాద్, నయీం,దుర్గ రెడ్డి ,అతిక్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి చూపు ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్పైనే..

కొంపల్లి మేజర్ న్యూస్ :అందరి చూవు ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్పైనే.. టీమిండియా, ఆస్ట్రేలియా మధ్య జరిగే ఈ ఆఖరి పోరులో కప్ ఎవరి సొంతం అవుతుంది? అనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాగా స్థానిక త్రివేణి స్కూల్ విద్యార్థులు 2023 ప్రపంచ కప్ లో భారత విజయాన్ని ఆకాంక్షిస్తూ త్రివేణి స్కూల్ నుంచి ఐడిపిఎల్ వరకు ప్లికార్డులు జాతీయ జెండాలు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బూమ్ బూమ్ బూమ్ రా, కింగ్ ఇస్ కోహ్లీ, హిట్ హిట్ రోహిత్, లాయేగా లాయేగా వరల్డ్ కప్ లాయేగా నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ సుబ్బారావు మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి ఇండియన్ టీం ప్రపంచకప్ గెలవాలని, 140 కోట్ల మంది భారతీయులు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఆ క్షణాలు ఆదివారం నాటి మ్యాచ్ తో నిజమవ్వాలని త్రివేణి సంస్థల విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆకాంక్షిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ర్యాలీని నిర్వహిస్తూ, విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని



నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఓ వెంకట్రావు, సెంట్రల్ ప్రైమరీ ఇంచార్జ్ అర్చన ఠాకూర్, కిడ్స్ ప్రిన్సిపల్ నలిని, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాంపల్లి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాహుల్ చంద్ర



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃనాంపల్లి నియోజకవర్గంలో శనివారం బి.జె.పి.ఏమ్మెల్యే అభ్యర్ధి రాహుల్ చంద్ర పలు బస్తీల్లో పర్యటించి,ఇంటింటికి వెళ్ళి బి.జె.పి. పార్టీకే ఓటువేసి,తనను గెలిపించాలని ఆయన స్థానిక ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాహుల్ చంద్ర మాట్లాడుతూ నాంపల్లి నియోజకవర్గంను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దాలంటే,కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి. నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్కుమార్ పాల్గొన్నారు.

# పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసు బలగాలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃఅసెంబ్లీ ఏన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఏన్నికలు ప్రశాంతంగా ముగిసేవిధంగా ముందు జాగ్రత్త చర్యగా నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండీల్య ఆదేశాలమేరకు టప్పాచబుత్ర, నారాయణగూడ, షాలిబండ, మలక్పేట్, దోమల్గూడ,మార్కెట్, మాదన్నపేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసు బలగాలు ప్రత్యేకంగా ప్రధాన రోడ్లగుండా మార్చ్ ఫ్లాగ్ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఏ.సి.పి.లు,ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,అదనపుబలగాలు పాల్గొన్నారు.

# గ్రంథాలయ ఉద్యమకారుడు కూరెళ్ళకు సత్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి/,మేజర్న్యూస్ ప్రాజ్ఞిక సీల్వెల్ బహుముఖ ప్రజ్ఞాశాలి పురస్కారాన్ని గ్రంథాలయ ఉద్యమకారుడు డా.కూరెళ్ళ విఠలాచార్యకు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.ప్రాజ్ఞిక ఫౌండేషన్/ప్రాజి క ఆర్ట్స్ అకాడమీ (వ్యవస్థాపకులు ప్రవీణ్ ,ప్రధానకార్యదర్శి పారిజాత ),సీల్వెల్ కార్పొరేషన్ ,గంగోత్రి కల్చరల్ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్నినిర్వహించింది. సాహితీ శిఖరానికి సత్కార గీతిక శీర్షికన సినీగీతాల విభావరిని నిర్వహించారు. డా.ఎల్లూరి శివారెడ్డి,డా.సముద్రాల వేణుగోపాలాచారి,మార్గం రాజేశ్,దైవజ్ఞశర్మలు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొని కూరెళ్ళను అభినందించారు.



విశ్వకర్మ సేవాట్రస్టు ఆధ్వర్యంలో సాంస్కృతిక ఫోటోగ్రాఫర్ గిరిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది. –ముషీరాబాద్,మేజర్న్యూస్

# 'పరంపర' ఆవిష్కరణ

తెలంగాణ సాహిత్య అకాడమీ నవలల పోటీలో గెలుపొందిన నవల 'పరంపర' పుస్తకావిష్కరణ సభ ఎస్వీకే బాగ్లింగంపల్లిలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మెన్ జూలూరు గౌరీశంకర్, సాహితీవేత్తలు సంగిశెట్టి శ్రీనివాస్, జ్వలిత, దండె మల్లేశం, గుండె లక్ష్మణ్,డా.ఎస్.రఘు,మండవ సుబ్బారావు, డా.వీ.శంకర్,బోళ్ళ ప్రవీణ్కుమార్లు అతిథులుగా పాల్గొన్నారు.తెలంగాణ సాహితీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. –ముషీరాబాద్,మేజర్న్యూస్

## చాక్నావాడిలో అగ్ని ప్రమాదంను అడ్డుకట్ట వేసినందుకు పోలీసులను అభినందించిన నగర పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃషాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చాక్నావాడిలో అగ్ని ప్రమాదంను సత్వరమే అడ్డుకట్ట వేయడంలో ఎంతో కీలక పాత్రను పోషించిన పోలీసులను నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండీల్య ప్రత్యేకంగా వారిని అభినందించి ప్రశంసించారు. ఈనెల17వ తేదిన రాత్రి చాక్నావాడి ప్రాంతంలో ఊడ్ బీడింగ్ మెటీరియల్ దుకాణంలో అగ్ని ప్రమాదం కదలికలు కనిపిస్తున్నట్లు స్థానికులు నేరుగా దుకాణం యాజమాని ఫిరోజ్‌కు తగిన సమాచారం ఇచ్చారు. దుకాణం యాజమాని వెంటనే స్థానిక పోలీసులకు,అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించగా, షాహినాయత్‌గంజ్ పోలీసులు, అగ్నిమాపక దళం సిబ్బంది హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని అగ్ని మంటలను ప్రారంభ దశలోనే ఆర్పివేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. దీనివల్ల పెద్ద ప్రమాదం తప్పిపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు స్థానిక పోలీసులను,అగ్నిమాపక దళాల సిబ్బందిని ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండిల్య శనివారం ప్రత్యేకంగా స్థానికుడు నర్సింగ్‌రావు అగ్ని మంటలను అర్పివేయడంలో తగిన ధైర్యంచేసి,మంటలను అర్పడంలో కీలక పాత్రను పోషించినందుకు ప్రత్యేకంగా నర్సింగ్‌రావుతోపాటు షాహినాయత్‌గంజ్ ఎస్.ఐ.,గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్,గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్,డి.సి.పి. కవిత,బ్లూకోల్ట్,పెట్రో కార్ పోలీసులనుకూడ నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండీల్య అభినందించి,ప్రశంసించారు.

# ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తా

**-నమ్ముకున్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటా -అభివృద్ధిలో కూకట్ పల్లిని అగ్రగామిగా నిలబెడుదాం -స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి జెర్రిపోతుల ముత్తయ్య**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృఎద్ధి పథంలో నడిపిస్తానని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి జెర్రిపోతుల ముత్తయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అభివృఎద్ధి శూన్యం అన్నారు. ప్రజలందరూ సమస్యలతో ఏ కరువు పెడుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం అభివృఎద్ధి చేశామంటున్నారు. బీజేపీ అబద్ధాలు చెబుతూ నీ అకౌంట్లో 15 లక్షలు వేస్తాం, లక్షల ఉద్యోగాలు ఇస్తామని మాయమాటలు చెప్పి యువతను కులాల, మతాల పేరిట రెచ్చగొట్టి వాళ్ళ భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. యువతను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధి పొందడం కాదు.. వారికి ఉపాధి, ఉద్యోగ, విద్య, ఆరోగ్య సదుపాయాలు కల్పించాలన్నారు. కేంద్రంలో 10 సంవత్సరాల నుండి అధికారంలో ఉండి ఏం అభివృఎద్ధి చేసారో చెప్పండని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు అమ్ముకోవడం తప్ప వేరే మార్గం తెలియదన్నారు. ప్రజల సొమ్ము దోచుకోవడం తన మిత్రులైన ఆదానీ.. అంబానీలకు పంచడం వాళ్లు బాగుపడ్డారు తప్ప దేశ ప్రజలు కానీ, తెలంగాణ ప్రజలు కానీ బాగుపడలేదన్నారు. చట్టసభల్లో అవకాశం వస్తేనే సబ్బండ వర్గాల ప్రజలకు అన్ని రంగాలలో అభివృఎద్ధి సాధ్యమవుతుందన్నారు. నన్ను నమ్మి అండగా నిలబడుతున్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను అన్నారు. నవంబర్ 30 వరకు నాకోసం మీరు పని చేయండి.. ఆ తర్వాత ఐదేళ్లు నేను మీ అందరికీ అండగా ఉంటూ సేవ చేస్తానన్నారు. మీ కుటుంబంలో ఒకడిని గెలిపించడానికి ప్రజలంతా నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో రోడ్ రోలర్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

# బిఆర్ఎస్‌కి స్వస్తి పలకండి

**-అందరికి అండగా కాంగ్రెస్ ఉంటుంది - జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే , ఎంపీ కాలనీ పార్క్, రోడ్ నెంబర్ 10 లో స్నేహపూర్వక సమావేశ కార్యక్రమంలో -ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మేధావులంతా ఒక్కసారి ఆలోచించి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఎమ్మెల్యే , ఎంపీ కాలనీ పార్క్ , జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 10 లో శనివారం సాయింత్రం స్నేహపూర్వక సమావేశ కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ పాలన కోసం అందరికి తెల్సిందేనని, నియంత పరిపాలన కి స్వస్తి పలకాలని, విజ్ఞులు అందరూ తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. అవినీతి తో కూరుకుపోయిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులని గద్దె దించాల్సిన సమయం వచ్చిందని, ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ గా మార్చిన బిఆర్ఎస్ కి ప్రజలు బుద్ధి చెప్పాలని , కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బీసీ బందు, మైనారిటీ బందు, పథకాలను బిఆర్ఎస్ బంధు లాగా బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలకు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుందని, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల తెలంగాణగా చేసింద్రు అని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇస్తామని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని విజయ రెడ్డి గుర్తు చేశారు. పార్లమెంటు సభ్యురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసినటువంటి 6 గ్యారెంటీలను కరపత్రం ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది. అవినీతి తో కూరుకుపోయిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులని గద్దె దించాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు , పలు డివిజన్ల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆకాశమే హద్దు ..ఘనంగా నవీన్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు మహమూద్ ఫంక్షన్ హాల్ లో హాజరైన వేలాది అభిమానులు జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ, కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఇంచార్జి నవీన్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు వేలాది మంది అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి యూసుఫ్ గూడా మహమూద్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వేడుకల్లో సినీ ప్రముఖులు, రాజకీయ ప్రముఖులు, అభిమానులు వేలాది మంది హాజరయ్యారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్ వచ్చి నవీన్ యాదవ్ ని గజ మాలతో సన్మానించారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గా ప్రకటించడం తో అభిమానులు ఒక్కసారిగా వచ్చి అభినందనలు తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు. మొదటగా తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ కి పాదాభివందనమ్ చేసి అనంతరం బాబాయ్ రామేష్ యాదవ్ ఆశీస్సులు తీసుకొని కుటుంబసభ్యులు తయారు చేసిన కేక్ ని కట్ చేసారు. నవీన్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా లో ఇంట్లో చిన్నారులు స్వయంగా తాయారు చేసిన బ్రేడ్ కేక్ ని చిన్నారులు దగ్గరుండి నవీన్ యాదవ్ తో కట్ చేయించారు. చిన్నారుల కేక్ ఎంతగానో ఆకట్టుకుంది. నవీన్ యాదవ్ చిన్నారులకి ఆశీస్సులు అందించారు.

## అభిమాని రూపొందించిన పాటలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ఎమ్మెల్యే వివేకానంద చేసిన అభూతి సంక్షేమాలను వర్ణిస్తూ, మరొకసారి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని ఓ ప్రత్యేక గీతం రూపొందించారు. శనివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎం. ఎస్. వాసు సమర్పణలో గాయకుడు గజల్ వినోద్ రూపొందించిన రండి... రండి... రండి... కారు గుర్తుకు ఓటేద్దాం వివేకన్నను గెలిపిద్దాం పాటను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్సార్ నాయక్ నగర్ ప్రెసిడెంట్ జి. శ్రీనివాస్, హెచ్ఎంటి సుబ్బారావు, అడప శేషు, పి. రామకృాఎష్ణ, వి. ఆంజనేయులు, ఎస్వీఎన్ చారి, సత్యనారాయణ, శ్రీనివాస్, ఏ. వెంకటరత్నం, విఎస్ఎన్ మూర్తి, రంగా, రాధాకృాఎష్ణ, అనూక్, మారుతి నాయుడు, బాబీ తదితరులు పాల్గొన్నారు.



షిర్డిలో నగర బాలల నృత్యప్రదర్శనః పి.ఆర్య, జే.వ్రింధ, జీ.శ్రేష్ట,కే. దీక్షిత,ఎన్.సమీక్ష,రియా పంచాల్ -షిర్డి సాయిబాబా సంగీత నృత్యహారతి 2023 కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభ చాటారు.వీరంతా నగరానికి చెందిన ఫ్యూచర్ టీచర్స్ అకాడమీ( ఫౌండర్ డైరెక్టర్ రేవతీప్రసాద్) కళాకారులు. లంబోదర కల్చరల్ అకాడమీ నిర్వాహకులు డా.కళాఅశోక్, డా.మౌనక గోనె ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.శ్రీసాయిబాబా సంస్థాన్‌ట్రస్టు షిర్డి ఈ కార్యక్రమానికి వేదికను కల్పించడం జరిగింది.షిర్డికి వెళ్ళి తమ అకాడమీ శిష్యబృందం సంప్రదాయనృత్యప్రదర్శనలివ్వడం పట్ల రేవతీప్రసాద్ హర్షం వ్యక్తం చేసారు-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ రామకృాఎష్ణ వీధిలో ఎన్నికల ప్రచారలో కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ రంగారావు, భాస్కరరావు, సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అధ్యక్షులు జనంపల్లి పురందరెడ్డి , కార్యదర్శి రాంచంద్రరావు కాలనీలో ఇంటింటికి ప్రచార కార్యక్రమము నిర్వహించారు. కారు గుర్తు ఓటు వేసి గాంధీ ఎమ్మెల్యేని అధిక మెజార్టీతో గెలిపించగలరని కాలనీలో ప్రతి ఇంటివారిని కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కార్తీక్ రావు, శ్రీధర్, సూర్యనారాయణ, ప్రసాద్, లక్ష్మీనారాయణ, వజ్ర శేఖర్ రెడ్డి , నాగేందర్ రెడ్డి, కిషోర్, మూర్తి శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరావు, కాలనీలో ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం పెద్దమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులు ఎమ్మెల్యే గాంధీ రంగారావు చంద్రకాంత్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రవికుమార్, అసోసియేషన్ అధ్యక్షులు జె పురేందర్ రెడ్డి , సుధాకర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ కార్పొరేషన్ అభివృద్ధి ఎమ్మెల్యే కేపీ వివేకానందతోనే సాధ్యం

## మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ కార్పొరేషన్ అభివృాఎద్ధి ఎమ్మెల్యే కేపీ వివేకానందతోనే సాధ్యమవుతుందని, ముచ్చటగా మూడోసారి మన ఎమ్మెల్యే కేపీ వివేకానందని గెలిపించుకోవాలని, వారి గెలువునకు మనమందరం కృాఎషి చేయాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రజా ఆశీర్వాద సమావేశాలు రాజీవ్ గాంధీ నగర్ 15వ డివిజన్ పరిధిలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గాజుల సుజాత, 16వ డివిజన్ పరిధిలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో, 14వ డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ రాజేశ్వరీ వెంగయ్య చౌదరి ఆధ్వర్యంలో బాలాజీ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద గౌడ్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం డివిజన్ పరిధిలో పలువురు సీనియర్స్, యువకులు, మహిళలు అసోసియేషన్ సభ్యులు భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి అభినందనలు తెలువుతూ సంతోషంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో సాధించిన ప్రగతిని తెలియజేస్తూ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరిచిన సంక్షేమాభివృాఎద్ధి పథకాలు, వివిధ కార్యక్రమాలను వివరించారు. ఎల్లవుడూ అందుబాటులో ఉండే మన ఎమ్మెల్యే కేపీ వివేకానంద నాయకత్వంలో కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వేగంగా అభివృాఎద్ధి చెందు తోంద న్నారు. ఈ నెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ అమూల్య మైన ఓటును కారు గుర్తుపై వేయాలని అభ్యర్థించడం జరిగింది. ఈమేరకు స్థానిక ప్రజలు ఏకగ్రీవంగా తమ మద్దతు ఎమ్మెల్యే కేపీ వివేకానందకే ఉంటుందని, భారీ మెజారిటీతో ఎమ్మెల్యేని గెలిపించుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సభ్యులు, స్థానిక డివిజన్ ఆయా కాలనీ అసోసియే షన్ సభ్యు లు, అధ్యక్షులు, ప్రగతి నగర్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా-ఆశీర్వదించండి

- బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు చెప్పుకోవడానికి ఏమి లేవు
- కాంగ్రెస్‌కి ఓటు వేస్తే అభివృద్ధికి విఘాతం
- ఎల్బీనగర్ టిఆర్ఎస్ అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శనివారం ఎల్.బి.నగర్ భారాస పార్టీ అభ్యర్థి, శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కొత్తపేట డివిజన్ పరిధిలోని రాజీవగాంధీ నగర్ కాలనీ మరియు బస్తీల్లో స్థానిక నాయకులచే కలిసి ఇంటిఇంటికి పాదయాత్ర చేస్తూ ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ తన ప్రచారాన్ని కొనసాగించడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు పరిష్కరించడం జరిగింది అని తెలిపారు.ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని కూడా దశలవారీగా పరిష్కారం చేస్తామని తెలిపారు.కొత్తగా వచ్చే నాయకుల మాయమాటలు నమ్మకుండా ప్రజాసేవలో పాలు పంచుకునే వారికే ఓటేయాలని హితవు పలికారు.మరోసారి నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే రెట్టింపు అభివృాఎద్ధి చేసి చూపిస్తా అని తెలిపారు. ఇట్టి నియోజకవర్గ ప్రజలకు ఇంకా ఏమి అభివృాఎద్ధి పనులు చేయాలో ముందే పక్క ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు.నియోజకవర్గం మీద పట్టు లేని నాయకుల మాటలు నమ్మవద్దని తెలిపారు.కావున కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృాఎద్ధి కోసం మీ యొక్క సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్,విశ్వేశ్వరరావు,మహిళా అధ్యక్షురాలు శ్వేత రెడ్డి,మహేష్ రెడ్డి,విజయ గౌడ్,ఉదయ్ గౌడ్,ఇటికల యాదగిరి,జోగునగేష్,దీప్ లాల్,మల్లెపాక యాదగిరి,బాలాజీ,యాసిన్,బట్టు అంజయ్య,గాలయ్య,రామకృాఎష్ణ,సాయిలు, రాజేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కే పద్మశాలీల మద్దతు

**-తీర్మానం చేసిన సికింద్రాబాద్ పద్మశాలీ సంఘం**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్‌కు వివిధ వర్గాల నుంచి ఆదరణ లభిస్తోంది. ఈ క్రమంలో శనివారం సికింద్రాబాద్ పద్మశబూలి సంఘం పద్మారావు గౌడ్‌కు ఎన్నికల్లో మద్దతును ప్రకటించింది. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని అయిదు మున్సిపల్ డివిజన్ల పరిధులలో తమ అనుబంధ సంఘాలు బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు అనుకూలంగా మద్దతునిస్తాయని సంఘం అధ్యక్షుడు కే. ఓడియన్ శ్రీనివాస్, కార్యదర్శి ఆదేపు రవి, కోశాధికారి అంకెం శ్రీకాంత్, నేతలు మంద జగన్, సీహెచ్ మల్లేష్‌లు ఓ ప్రకటనలో తెలిపారు. పద్మారావు గౌడ్ భారీ ఆధిక్యతతో విజయం సాధించేందుకు తమ సంఘం సహకరిస్తుందని పేర్కొన్నారు. కాగా పద్మశాలి సంఘం తనకు పూరిత మద్దతు తెలుపుతూ తీర్మానించడం పట్ల పద్మారావు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. వారి అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన దేవి రెడ్డి విజితా రెడ్డి



అంబర్ పేట, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు దేవి రెడ్డి విజితా రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో అంబర్ పేట నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి రోహిన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దేవి రెడ్డి విజితా రెడ్డికి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవి రెడ్డి విజితా రెడ్డి మాట్లాడుతూ అంబర్ పేట నియోజకవర్గం లో సిట్టింగ్ ఎమ్మెల్యే భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కాలేరు వెంకటేష్ అవినీతిలో కూరుకుపోయారని అన్నారు. ప్రజలకు మోసం చేస్తున్న నాయకున్ని ఓడించాలని తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.

## వెంకటగిరిలో బిఆర్ఎస్‌లో చేరిన నేపాలీలు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; తనపై అభిమానం, కెసిఆర్ పై నమ్మకం తో బిఆర్ఎస్ లో జాయిన్ అవ్వడం సంతోషం గా ఉందని జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపినాథ్ అన్నారు. యూసుఫ్ గూడా డివిజన్ వెంకటగిరిలో కునాల్ జాదవ్, మనోజ్ అద్వర్యం 200 మంది బిఆర్ఎస్ లో చేరారు. నేపాలీలు 70 మంది వరకు చేరడం పై మాగంటి ఆనందం వ్యక్తం చేసారు. అన్ని రకాలుగా నేపాలీలు సపోర్ట్ అందిస్తామని చెప్పారు. బిఆర్ఎస్ లో చేరిన వారిలో రామాగౌడ్, లక్ష్మణ గౌడ్, ఇంతియాజ్, నాగరాజ్, సాయి, ఆనంద్, సతీష్, సూరజ్, నితిన్ తదితరులు ఉన్నారు. కార్యక్రమం లో కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, కంటెస్టెడ్ కార్పొరేటర్ సురేంద్ర యాదవ్, సంతోష్, నర్సింగ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



హెచ్.బీ కాలనీ డివిజన్ లో కైలాసగిరి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఉప్పల్ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి. నిత్యం ప్రజల్లో ఉండే కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డికి ఓటేయ్యాలని... సేవకుడిగా మీ తోడుంటారని ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ, డివిజన్ సమస్యల పరిష్కారానికి అధికార పార్టీ నేతలు ఎలా ఫెయిల్ అయ్యారో వివరిస్తూ ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ,తెలుగుదేశం ,జనసేన పార్టీలు మద్దతుగా ప్రచారం చేసినారు..ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గారు, ఉదయ్ కిరణ్ గారు, దామోదర్ రెడ్డి గారు, యాదగిరి గారు, సాంబ గారు, అమర్ గారు, మల్లికార్జున్ గారు, గోపాల్ గౌడ్ గారు , ధర్మేంద్ర గారు , సత్య గారు ,చిన్న ,వంశీ గారు ఇతర యువ నాయకులు పాల్గొన్నారు..

## రెడ్‌హిల్స్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆనంద్‌కుమార్‌గౌడ్ కుమార్తె ప్రియాంక గౌడ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి బి.ఆర్.ఎస్. ఏమ్మెల్యే అభ్యర్థి సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ కుమార్తె ప్రియాంక గౌడ్ శనివారం రెడ్‌హిల్స్‌లోని అండాలమ్మ బస్తీ,లక్ష్మీదాస్ బాగ్ తదితర బస్తీల్లో పాదయాత్ర చేసి,ఇంటింటికివెళ్ళి పార్టీ కరపత్రాలను అందజేసి,వచ్చే ఏన్నికల్లో బి.ఆర్.ఎస్. పార్టీకే ఓటువేసి తనను గెలిపించాలంటూ స్థానికులను ఆమె అభ్యర్థించారు. బి.ఆర్.ఎస్. పార్టీని ఏన్నికల్లో గెలిపిస్తే, స్థానిక సమస్యలన్ని పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ఆమె చెప్పారు. ఈకార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నేతలు,పార్టీ కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# అరెకపూడి గాంధీకి జననీరాజనం

-మంచి పనులెన్నో చేసాం. ఆశీర్వదించండి -ప్రతిపక్షాలకు ఓటుతో బుద్ధి చెప్పాలి -అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టాలి

-మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం కాలనీ వాసులు - ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఎన్నో చేశాం మరోసారి ఆశీర్వదించాలని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ ప్రజలను కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్, ఆస్బెస్టాస్ కాలనీ, ఆల్విన్ కాలనీ డివిజన్ తులసి అపార్ట్మెంట్ వనం ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో కలిసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ అభివృ్ఎద్ధి, సంక్షేమం అనే నినాదంతో 9 వేల కోట్ల రూపాయల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అభివృ్ఎద్ధి చేశామని తెలిపారు.రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృ్ఎద్ధి , సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు తెలిపారు. అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం అని అన్నారు. ఈ విజయం ను ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉంది అని అన్నార. సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగా ఉంది అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యం అని, బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, శ్రేయభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

### కృష్ణారావుకు మద్దతు ఏకగ్రీవ తీర్మానం చేసిన బ్రాహ్మణ సంఘం సభ్యులు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, అన్ని వర్గాలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృ్ఎష్ణారావు అన్నారు. శనివారం ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన బ్రాహ్మణల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాధవరం కృ్ఎష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవన్ కృ్ఎష్ణారకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం సభ్యులు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గ అభివృ్ఎద్ధి ప్రదాత మాధవరం కృ్ఎష్ణారావు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పది సంవత్సరాల్లో కూకట్ పల్లి ప్రాంతానికి చేసిన అభివృ్ఎద్ధి మరువలేనిదన్నారు. కూకట్ పల్లి చరిత్రలో ఏ పార్టీ ఏ ఎమ్మెల్యే చేయని విధంగా తనదైన శైలిలో కూకట్ పల్లి ప్రాంతానికి సీసీ రోడ్లు, , డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్ అభివృ్ఎద్ధి పనులు పూర్తి చేశారన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను దాదాపుగా 80 శాతం ప్రజలకు అందించడంలో విజయం సాధించారన్నారు.



ఈనెల 30వ తారీకు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని కోరారు.

## తనదైన శైలిలో ప్రచారం చేస్తున్న ఖైరతాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి

### బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వడ్డెరల సమస్యలను పరిష్కరిస్తామని భరోసా



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఖైరతాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రరెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు... తనదైన శైలిలో ప్రత్యర్థి పార్టీ నాయకులతో పోటీ పడి ప్రచారాన్ని సాగిస్తున్నారు. ప్రజలను నిరంతరం కలుస్తూ బిజెపి అధికారంలోకి వస్తే తాము ఏం చేస్తామో ప్రజలకు వివరిస్తున్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారో వివరిస్తు ముందుకెళ్తున్నారు. ఖైరతాబాద్ లో ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ప్రజలను ఏ విధంగా ఇబ్బందులకు గురి చేస్తున్నది తెలియజేస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఈ రోజు ఖైరతాబాద్ నియోజకవర్గంలో జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని ఫిలింనగర్ లో ఉన్న 18 బస్తీలకు సంబంధించిన వడ్డెర సామాజిక వర్గ ప్రజలను కలిసి వారి బాధలను తెలుసుకోవడం జరిగింది. వారు పని చేస్తున్న బిఎన్నార్ కాలనీ గుట్ట వద్దకు వెళ్లి వారితో కాసేవు ముచ్చటించి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. అనంతరం చింతల రామచంద్రరెడ్డి మాట్లాడుతూ.... బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వడ్డెరల సమస్యలను పరిష్కరిస్తామని వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఈ నెల 30వ తేదిన జరిగే ఎన్నికల్లో కమలం వువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఖైరతాబాద్ అభివృ్ఎద్ధి జరగాలంటే బిజెపిని గెలిపించాలన్నారు. ఈ నియంత సర్కార్ ను గద్దె దించేందుకు ప్రజలందరూ ఏకం కావాలని చింతల పిలువునిచ్చారు.



ఉప్పల్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి మద్దతుగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని కృ్ఎష్ణ నగర్,భగవాన్ కాలనీ,రెడ్డి కాలనీలో స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు.అన్న లక్ష్మారెడ్డి గారిని భారీ మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## హరిహర ప్రియం కార్తీక మాసం : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : హిందూ సంప్రదాయంలో కార్తీక మాసానికి గొప్ప ఆధ్యాత్మిక ప్రశస్తి ఉందని, హరిహర ప్రియం కార్తీకం మాసమని, కార్తీక మాసం వస్తూనే శివకేశవులను ఏకం చేస్తూ ప్రత్యేక పూజ చేస్తామని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం 14వ డివిజన్ కార్పొరేటర్ రాజేశ్వరీ చౌదరీ, సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరీ, సిరి ఎంక్లేవ్ అసోసియేషన్ సభ్యులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సిరి ఎంక్లేవ్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వారి ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీకమాస వనభోజన సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు కరుణాకర్, మధన్, రవి, సత్తిబాబు, రామ్మూర్తి, ప్రతీక్ మిత్తల్ పాల్గొన్నారు.



పద్మభూషణ్ ఏ.ఆర్.కృష్ణ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో పద్మభూషణ్ ఏ.ఆర్.కృష్ణ జయంతి వేడుకలు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణరాయబారం ఘట్టాన్ని ఈ సందర్భంగా ప్రదర్శించారు. చెన్నూరి ఆంజనేయ రెడ్డి (వేమన ఫౌండేషన్ ఛైర్మెన్), ఆర్థోపెడిక్ సర్జన్ డా.కే.కృష్ణయ్య, పద్మభూషణ్ డా.కే.పద్మనాభయ్య, ప్రొఫెసర్ డా.డి.ఎస్. ఎన్. మూర్తి,ఎం.సంజీవి, జి.నెహ్రూ, ఏపీ నీలం -అతిథులుగా పాల్గొన్నారు. ఉప్పాల సతీశ్‌బాబు, దుగ్గిరాజ సోమేశ్వరరావు, గుమ్మడి గోపాలకృష్ణ (ట్రస్టీ)కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రీకృష్ణరాయబారం పద్యనాటక ప్రదర్శనకు దర్శకత్వం వహించడమే గాక ప్రధాన పాత్ర శ్రీకృష్ణ పాత్రధారిగా కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ తన అద్భుత నటనతో అబ్బురపరిచారు. -ముషీరాబాద్/రవీంద్ర బాబు, మేజర్‌న్యూస్

## బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు అన్యాయం..

### కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు హారిక



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన యువతకు అన్యాయమే జరిగిందని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ కూతురు హారిక అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ సప్తగిరి కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ కూతురు హారిక సోమవారం గడపగడప పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హారిక మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించి అధికారం అప్పగిస్తే ఆ వెంటనే తమ ప్రజా సంక్షేమ కోసం ప్రవేశపెట్టిన ఆర్గారంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. నేను ఎక్కడికి వెళ్లినా నాన్నగారి మంచితనం, కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు వివరిస్తుంటే ప్రజల నుండి చాలా మంచి స్పందన లభిస్తోంది అని అన్నారు. కచ్చితంగా జగదీశ్వర్ గౌడ్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రజలు స్వచ్ఛందంగా చెప్పడం చాలా సంతోషంగా ఉందని హారిక తెలియజేశారు.